ప్రజాశక్తి
శనివారం 4 నవంబర్ 2023
8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

తొమ్మిదేళ్లుగా అన్యాయం

- బిజెపితో అంటకాగితే రాష్ట్రానికి ముప్పు
- మోడీ సర్కారు ద్రోహంపై నోరు విప్పని వైసిపి, టిడిపి, జనసేన
- అసమానతలు లేని అభివృద్ధే లక్ష్యం
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం
- పెందుర్తిలో ప్రజారక్షణ భేరి బస్సు యాత్రకు ఘన స్వాగతం

సభలో మాట్లాడుతున్న లోకనాథం, వేదికపై ధనలక్ష్మి, ప్రభావతి తదితరులు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో, పెందుర్తి

రాష్ట్ర విభజన హామీల్లోని ఎపికి ప్రత్యేక హోదా, విశాఖకు రైల్వే జోన్, ఉత్తరాంధ్ర అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ వంటి హామీలను మరిచి కేంద్రంలోని బిజెపి పాలన సాగిస్తోందని, మోడీ తొమ్మిదేళ్ల పాలనలో ఆంధ్రప్రదేశ్‌కు అన్ని విధాలా అన్యాయమే జరిగిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం అన్నారు. శ్రీకాకుళం జిల్లా మందసలో ప్రారంభమైన సిపిఎం ప్రజా రక్షణ భేరి బస్సు యాత్ర విజయనగరం మీదుగా శుక్రవారం సాయంత్రానికి విశాఖ జిల్లా పెందుర్తి జంక్షన్‌కు చేరుకుంది. అక్కడ ప్రజానీకం యాత్రా బృందానికి ఘన స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సభలో లోకనాథం మాట్లాడుతూ వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరించే కుట్రలను బిజెపి నానాటికీ తీవ్రతరం చేస్తోందన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలని దేశంలో యువతను మోడీ నిలువునా ముంచాడని విమర్శించారు. బిజెపితో రాజీపడితే ఆంధ్రప్రదేశ్ ఇంకా నాశనం అయిపోతుందని వైసిపి, టిడిపి, జనసేన పార్టీలను ఆయన హెచ్చరించారు. దేశంలోని రాష్ట్రాల హక్కులపైనా, కేటాయించాల్సిన నిధులపైనా మోడీ ప్రభుత్వం దాడి చేసి రాష్ట్రాలను అప్పుల్లో ముంచుతోందని మిగతా 2లో..

పెందుర్తిలో భారీ ప్రదర్శన నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు

ఐసిఐడి సదస్సుకు హాజరైన ప్రతినిధులు

12 ప్రత్యేక సెషన్లు.. 4 ఈవెంట్లు

రెండో రోజూ కొనసాగిన ఐసిఐడి సదస్సు

వార్త మెయిన్‌లో..

రైళ్ల రద్దు, గమ్యస్థానాల కుదింపు, మార్పు

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : వాల్తేరు డివిజన్‌లోని రాయగడ-విజయనగరం సెక్షన్ భద్రత సంబంధిత ఆధునికీకరణ పనుల కారణంగా పలు రైళ్లు రద్దు, గమన్యస్థానాల కుదింపు, కొన్నింటి మార్పు చేసినట్లు రైల్వే అధికారులు పేర్కొన్నారు. ఈ నెల 5న 08504 విశాఖపట్నం-రాయగడ ప్యాసింజర్ స్పెషల్, ఈ నెల 6న 08503 రాయగడ-విశాఖపట్నం ప్యాసింజర్ స్పెషల్, 08546 విశాఖపట్నం-కోరాపుట్ ప్యాసింజర్ స్పెషల్, 08545 కోరాపుట్-విశాఖపట్నం ప్యాసింజర్ స్పెషల్, 18512 విశాఖపట్నం-కోరాపుట్ ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్, ఈ నెల 7న 18511 కోరాపుట్ విశాఖపట్నం ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ రద్దు చేశారు.

గమ్యస్థానాల కుదింపు /మార్పు

17243 గుంటూరు-రాయగడ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 5న విజయనగరంలో షార్ట్ టర్మినేట్ చేశారు. కావున ఈ నెల 6వ తేదీన 17244 రాయగడ-గుంటూరు ఎక్స్‌ప్రెస్ రాయగడకు బదులుగా విజయనగరం నుంచి బయలుదేరుతుందని రైల్వే శాఖ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎకె.త్రిపాఠి తెలిపారు.

నగరంలో సినీనటి శ్రీలీల సందడి

వార్త 2లో..

'గీతం'లో జాతీయ స్థాయి యువసమ్మేళనం

వార్త 3లో..

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతి

వార్త 3లో..

పార్కు స్థలం కాపాడాలని నిరసన

వార్త 3లో..

జోనల్ కార్యాలయం గేట్లు మూసివేసిన దృశ్యం

జోన్-8లో ఎసిబి దాడులు

ప్రజాశక్తి- వేపగుంట : వేపగుంటలోని జివిఎంసి జోన్-8 కార్యాలయంలో శుక్రవారం ఎసిబి అధికారులు దాడులు నిర్వహించారు. ఎసిబి అధికారులు శుక్రవారం ఉదయం 11 అకస్మాత్తుగా వచ్చి, కార్యాలయం తలుపులన్నీ మూసి లోపల ఉన్న సిబ్బందిని లోపలే ఉంచి తనిఖీలు చేపట్టారు. ముఖ్యంగా టౌన్ ప్లానింగ్, రెవెన్యూ విభాగం సిబ్బందిపై వచ్చిన ఫిర్యాదులపై తనిఖీలు చేస్తున్నారు. ఎవరెవరి దగ్గర ఎంతెంత డబ్బు ఉందో తనిఖీ చేపట్టారు. పలు భవనాలపై వచ్చిన ఫిర్యాదులపై స్వయంగా అక్కడికెళ్లి తనిఖీలు చేపట్టారు. డీజీ రాజేంద్రనాథ్ ఆదేశాల మేరకు శుక్రవారం రాత్రి వరకూ కొనసాగుతూనే మిగతా 2లో..

ఇందిరా ప్రియదర్శిని / స్టేడియం అభివృద్ధికి రూ.164.50 లక్షలు

మేయర్ గొలగాని హరి వెంకట కుమారి

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : జివిఎంసి 35వ వార్డు పరిధిలోని పురాతనమైన ఇందిరా ప్రియదర్శిని స్టేడియం అభివృద్ధి పనులను సుమారు రూ.164.50 లక్షలతో చేపట్టనున్నట్లు మేయర్ గొలగాని హరివెంకటకుమారి తెలిపారు. ఈ పనులకు సంబంధించి ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్, కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావుతో కలిసి మేయర్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, నగరంలో పలు స్టేడియాలను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో వ్యర్థాలు అధికంగా ఉన్నాయని, వాటిని తొలగించి ఆధునికీకరణ చేపట్టనున్నట్లు తెలిపారు. రోడ్లు, కాలువలు, ఆడియన్స్ కూర్చునేందుకు బల్లలతో పాటు గదుల ఏర్పాటు తదితర పనులు చేయనున్నట్లు తెలిపారు. పనులు త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ మాట్లాడుతూ దక్షిణ నియోజకవర్గం పరిధిలోని అన్ని వార్డులలో మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. జివిఎంసి నిధులతో స్టేడియాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జోనల్ 4 కమిషనర్ శివప్రసాద్, జివిఎంసి కార్యనిర్వాహక ఇంజినీరు సంతోషి, ఇతర ఇంజినీరింగ్ అధికారులు, సిబ్బంది, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

స్టేడియం అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మేయర్ గొలగాని హరివెంకటకుమారి, ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్

మొదటి పేజీ తరువాయి..

తొమ్మిదేళ్లుగా అన్యాయం

తెలిపారు. మోడీ, అమిత్ షా కలిస్తే డబుల్ ఇంజిన్ గ్రోత్ అంటూ గొప్పలు చెప్పే బిజెపి దేశానికి ట్రబుల్ ఇంజిన్‌లా మారిందన్నారు. దేశం కోసం కాకుండా అదానీ, అంబానీల వంటి కార్పొరేట్ల కోసం మోడీ, అమిత్ షా కష్టపడుతున్నారని ఎద్దేవా చేశారు. బ్యాంకులు, ఎల్ఐసి, ప్రభుత్వరంగ సంస్థలు, అడవులు, సముద్రతీరం, ఆకాశం.. ఇలా అన్నిటినీ అదానీ, అంబానీలకు వాటాలు వేస్తూ మోడీ అప్పజెప్పడాన్ని సిపిఎం వ్యతిరేకిస్తోందన్నారు. రాష్ట్రంలో జగన్ పాలన అయోమయంగా ఉందని, రాజధాని ఎక్కడో తెలియని పరిస్థితి కల్పించారని తెలిపారు. వైసిపి చెత్త ప్రభుత్వంలా మారిందని, ఇంటి పన్ను, యూజర్ ఛార్జీల పేర పేద, సామాన్యులపై భారాలు మోపుతోందన్నారు. విద్యుత్ బిల్లులను పెంచేసి ప్రజల నడ్డి విరుస్తోందని మండిపడ్డారు. రాష్ట్రంలోని వైసిపి, టిడిపి దొంగనాటకాలాడుతూ ప్రజా సమస్యలపై మాట్లాడటం లేదన్నారు. అసమానతలు లేని అభివృద్ధే సిపిఎం ధ్యేయమని, ఎర్రజెండాను ప్రజలు ఆదరించాలని కోరారు. సిపిఎం ప్రత్యామ్నాయ విధానాలను వివరిస్తూ రాష్ట్రంలో మూడు చోట్ల నుంచి ప్రజారక్షణ భేరి యాత్రలు సాగుతున్నాయన్నారు.

పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎవి.నాగేశ్వరరావు మాట్లాడుతూ 'ప్రజలందరి అభివృద్ధే సిపిఎం విధానం. నేటి పాలకుల విధానాలతో అంబానీ, అదానీలాంటి కార్పొరేట్ల అభివృద్ధే జరుగుతుంది. దేశానికి తీవ్ర నష్టం జరుగుతోంది' అని అన్నారు. ప్రజల అకౌంట్లలోకి రూ.15 లక్షలు వేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన మోడీ ఎవరి అకౌంట్లలోనైనా వేశారా? అని ఆయన ప్రశ్నించగా 'లేదు.. లేదు' అంటూ జనం సమాధానమిచ్చారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణ బారి నుంచి రక్షించేందుకు కార్మికులు, ఈ ప్రాంత ప్రజానీకం చేస్తున్న పోరాటం ఆదర్శవంతమైనదని తెలిపారు. ప్రైవేటీకరణను ప్రభుత్వాలు ఆపేంతవరకూ పోరాడాలని పిలుపునిచ్చారు. పార్టీ రాష్ట్ర నాయకులు హరిబాబు మాట్లాడుతూ దేశంలో రైతులందరి ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని చెప్పిన మోడీ వారి నోట్లో ఎలా మట్టికొట్టారో వివరించారు. వ్యవసాయ నల్ల చట్టాలను తెచ్చి మోడీ వారి ఆగ్రహానికి గురయ్యాడన్నారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బి.ప్రభావతి మాట్లాడుతూ దేశం, రాష్ట్రంలో మహిళా హక్కులపై ప్రభుత్వాలు దాడులు చేస్తున్నాయని, నానాటికీ మహిళలపై హింస పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. సిపిఎం జివిఎంసి 78వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు మాట్లాడుతూ మోడీ తొమ్మిదిన్నరేళ్ల పాలన మత విద్వేషాలతోనే సాగిందన్నారు. ఎన్నికల సందర్భంలో ఏదో ఒక కుట్ర వ్యూహం పన్నడంలో మోడీ సిద్ధహస్తుడని తెలిపారు. మాటల ద్వారా ప్రజల దృష్టిని మళ్లించేసి కార్పొరేట్లకు రూ.లక్షల కోట్లు లబ్ధి చేకూర్చే ఆర్థిక విధానాలతో ఆయన ముందుకెళు తున్నాడని తెలిపారు. సిపిఎం పెందుర్తి జోన్ కార్యదర్శి బి.రమణి అధ్యక్షతన జరిగిన సభలో రాష్ట్ర నాయకులు కె.ధనలక్ష్మి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్‌కెఎస్‌వి.కుమార్, బి.పద్మ, బి.జగన్ తదితరులు పాల్గొన్నారు.

ఘన స్వాగతం

యాత్రా బృందానికి పెందుర్తి కూడలిలో ఘన స్వాగతం లభించింది. ప్రజలు పూలవర్షం కురిపించారు. ఆత్మీయ స్వాగతం పలికారు. చైతన్య నగర్‌లో రోడ్డు వేయాలని, భూపోరాటంలో పాల్గొన్న వారికి ఇళ్లు కేటాయించాలని, మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని పలువురు యాత్రా బృందానికి వినతిపత్రాలు సమర్పించారు. యాత్రకు స్వాగతం పలికిన వారిలో స్థానిక నాయకులు రాజు, శంకరరావు, అప్పలనాయుడు, బిటి.మూర్తి, సూర్యప్రకాష్, జై బాబు, శంకరరావు, జగన్నాథస్వామి, ఐద్వా నాయకురాలు అనంతలక్ష్మి, పలు కాలనీల వాసులు ఉన్నారు.

ఏషియన్ రోలర్ స్కేటింగ్‌లో క్షేత్రకు రజతం

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : అక్టోబర్ 18 నుంచి 28వ తేదీ వరకు చైనాలో జరిగిన 19వ ఏషియన్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో విశాఖకు చెందిన శివకోటి క్షేత్ర (12) క్యాడెట్ విభాగంలో ఆర్టిస్టిక్ పెయిర్ స్కేటింగ్‌లో రజత పతకం గెలుచుకుంది. విశాఖ తిరిగి వచ్చిన నేపథ్యంలో ఆమె తండ్రి సావిత్రి హోమియోపతి క్లినిక్ వైద్యులు ఎస్.మురళీకృష్ణ శుక్రవారం సాయంత్రం ఎంవిపి కాలనీలోని తన నివాసంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశం పలు వివరాలను వెల్లడించారు. ఎంవిపి కాలనీకి చెందిన జాతీయ స్కేటింగ్ కోచ్ సత్యం, శివాజీ పార్క్ స్కేటింగ్ అసోసియేషన్ చిట్టి బాబు ఆధ్వర్యాన 8 సంవత్సరాలుగా తమ కుమార్తె శిక్షణ పొందుతోందని తెలిపారు. ఎంవిపి కాలనీ లిటిల్ ఏంజెల్స్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న శివకోటి క్షేత్ర ఇప్పటివరకు 13 రాష్ట్ర స్థాయి పతకాలు, 10 జాతీయ స్థాయి పతకాలు గెలుచుకుందని వివరించారు.

చంద్రబాబు ప్రధాని కావాలి : బివి.రామ్

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : 2024 ఎన్నికల్లో నారా చంద్రబాబునాయుడు ప్రధాని కావాలని తెలుగు శక్తి అధ్యక్షుడు బివి.రామ్ ఆకాంక్షించారు. విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, చంద్రబాబు దేశ ప్రధాని అయితే దేశం అన్ని రంగాలలోనూ అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. చంద్రబాబుకు లభిస్తున్న ప్రజాదరణను చూసి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి వెన్నులో వణుకు పుడుతోందన్నారు. వైసిపి సామాజిక బస్సు యాత్రకు స్పందన కరువైందన్నారు. బలవంతంగా యాత్రకు రప్పిస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో టిడిపి పార్లమెంటు కార్యదర్శి బోడేపూడి దొరబాబు పాల్గొన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న బివి.రామ్

ప్రభుత్వ రంగాన్ని కాపాడుకోవాలి

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : విశాఖ స్టీల్‌ప్లాంట్‌తో సహా ప్రభుత్వ రంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపైనా ఉందని ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు ఎం.మన్మథరావు అన్నారు. స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ, జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద కార్మిక ప్రజాసంఘాల జెఎసి చేపట్టిన దీక్షలు శుక్రవారం నాటికి 944వ రోజుకు చేరాయి. దీక్షల్లో విశాఖ జిల్లా ముఠా కార్మిక సంఘం (ఎఐటియుసి) కార్మికులు కూర్చున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ రంగాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తే, ఉపాధి అవకాశాలు పూర్తిగా తగ్గిపోతాయని చెప్పారు. ఈ దీక్షల్లో బి.సాంబయ్య, బి.నూకునాయుడు, వై.అప్పారావు, శంకర్, బి.సూరిబాబు, బి.వెంకటరమణ పాల్గొన్నారు.

4 నుంచి కేరళ ఆయుర్వేద చికిత్సలు

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : కేరళ ఆయుర్వేద పంచకర్మ సెంటర్ వైద్యరాజ్ ఔషధశాలలో ఈ నెల 4, 5, 6 తేదీల్లో కేరళ నుంచి వస్తున్న సీనియర్ డాక్టర్ పి.బాలకృష్ణ వైద్య సేవలందిస్తారని ఔషధశాల మేనేజర్ రత్నేష్ మీడియాకు తెలిపారు. డాక్టర్ బాలకృష్ణ కేరళ ఆయుర్వేద పంచకర్మ వైద్యంలో సిద్ధ హస్తులని చెప్పారు. ఈ మూడు రోజుల పర్యటనలో భాగంగా స్పాండిలైటిస్, సోరియాసిస్, మైగ్రేన్, రుమటైటిస్, చర్మ రోగాలు, నిద్రలేమి, ఆర్థరైటిస్, అధిక బరువు, సమస్యలతో పాటు ఒత్తిడి క్రమబద్ధీకరణ, డిస్క్ సమస్యలకు చికిత్స, నాసిక శోధనము, పార్శ్వపు నొప్పి తదితర రుగ్మతలకు అత్యుత్తమ చికిత్స అందిస్తారని తెలిపారు. ఈ రుగ్మతలకు చికిత్స చేయించుకోవాలనుకునే వారు జివిఎంసి బిల్డింగ్ అవుట్ గేట్ ఎదురుగా ఉన్న రామ్‌నగర్ బ్రాంచ్‌ను, అపాయింట్‌మెంట్ కోసం 6238051960, 8008000670 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

CHANGE THE NAME

I, **KARNA LAKSHMI KUMARI** (New name), W/o. SRINIVASA RAO KARNA, previously called LAKSHMI KUMARI PERNETI (Old Name), resident of D. No. 31-32-19/5, Phase -3, Kurmannapalem, Vadlapudi, Visakhapatnam, Andhra Pradesh-530046. Now changed my name from LAKSHMI KUMARI PERNETI (Old Name) to **KARNA LAKSHMI KUMARI** (new name). Today onwards use my new name for all further transactions.

ఆకు ముడత పురుగుపై అవగాహన

ప్రజాశక్తి-మాడుగుల: వరి పొలాలలో ఆకుముడత పురుగును గుర్తించి, నివారణకు తగిన మందులు వాడితే పంట నష్టం వాటిల్లదని మండల వ్యవసాయ అధికారి ఎం వాసుదేవరావు తెలిపారు. శుక్రవారం మాడుగుల మండలం కింతలి వల్లపురం గ్రామంలోని వరి పొలాలను పరిశీలించిన ఆయన వరి పంట పొలాల తెగుళ్ల పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల్లో కూడా ఆకు ముడత పురుగు తెగులు అధికంగా వ్యాపించిందని దీనికి కారణం నత్రజని ఎరువులను మోతాదుకు మించి వాడటం, పొటాష్ ఎరువులను పూర్తిగా వాడకపోవడం అని అన్నారు. ఆకుముడత పురుగు నివారణకు దశలవారీగా మందులు వాడాలని సూచించారు.

8 కిలోల గంజాయి పట్టివేత

ప్రజాశక్తి-గొలుగొండ: ఏఎల్ పురం బస్ కాంప్లెక్స్ ఒక వ్యక్తి వద్ద ఎనిమిది కేజీల గంజాయిని పట్టుకున్నామని కృష్ణదేవిపేట ఎస్సై ఉపేంద్ర తెలిపారు. బస్ కాంప్లెక్స్ ఆవరణలో ప్రకాశం జిల్లాకు చెందిన కందిమల్ల లక్ష్మీనర్సు అనే వ్యక్తి అనుమానాస్పదంగా తిరగడంతో ఆయన్ను పట్టుకొని తనిఖీ చేయగా ఈ గంజాయి లభ్యమైందన్నారు. దీంతో ఆ వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు.

IN THE HONOURABLE COURT OF THE 1st ADDITIONAL DISTRICT JUDGE SRIKAKULAM.
IA 28/2022 in IA 26/2022 in OS 27/1957

Between: **Kalaga Dibbayyya,** --Petitioner
And:
Kalaga Bandari (died) & others --Respondents

To,
R-24. Vandrangi Vani, W/o P.Ganeswararao, Hindu, aged 52 years, Household duties, R/o D.No.8-78/10, plot no.78, Sai Satya Residency, H.P.Nagar Colony, near Ramalayam, Pothina Mallayyapalem, Visakhapatnam Rural & District.

పిటిషనరు పై కోర్ట్ లో పై నెంబరు ఫైనల్ డిక్రీ మరియు నాట్ టు ఎలివేషన్ పిటిషన్స్ దాఖలు చేయగా సదరు పిటిషనులో మీరు 24వ రెస్పాండెంట్స్ అయినందున కోర్ట్ వారు మీ యొక్క హాజరు నిమిత్తం **తే. 08-11-2023 దీకు** శ్రీ కోర్టు వారు పై నెంబరు కేసు ను వాయిదా వేసినారు కావున పై తేది నాడు **ఉదయం 10-30 గం॥ కు** పై కోర్ట్ వారి ఎదుట మీరు స్వయం గాని వకీలు ద్వారా గాని హాజరు అయి మీకు గల ఆక్షేపణలు తెలియపరుచు కొనవలెను లేని యెడల మీ పరోక్షంగా తీర్మానించడమగునని ఇందుములంగా తెలియ పరచడమైనది.

బరాటం నాగేశ్వరరావు
న్యాయవాది,
శ్రీకాకుళం, సెల్: 9391380645.

జోన్-8లో ఎసిబి దాడులు

(మొదటి పేజీ తరువాయి)...

ఉన్నాయి.

సచివాలయ పరిధిలో ఉన్న శానిటేషన్ సిబ్బందితో యూజర్ ఛార్జీలపై జోనల్ కమిషనర్ శుక్రవారం ఉదయం సమావేశం నిర్వహించారు. వారు సమావేశంలో ఉంటుండగా ఎసిబి అధికారులు వచ్చి తలుపులు మూసేయడంతో వారు కూడా సాయంత్రం వరకు లోపలే ఉండిపోవాల్సి వచ్చింది. ఈ దాడుల్లో అడిషనల్ ఎస్‌పి శ్రావణి, డిఎస్‌పి బి.రమ్య, సిఐ కిషోర్‌కుమార్, ప్రేమ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

5న 'ఆర్యవైశ్య' స్వర్ణోత్సవం

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : ఆర్యవైశ్య యువజన సంఘం స్వర్ణోత్సవాన్ని ఈ నెల 5వ తేదీన అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్నట్లు ఆ సంఘం అధ్యక్షులు నల్లూరి నూకరాజు తెలిపారు.

IN THE HONOURABLE DISTRICT CONSUMERS REDRESSAL COMMISSION-II AT VISAKHAPATNAM
EA NO. 35/2023 IN CC NO.194/2019

Between:
Sri.Pyla Sanni Babu ...DHR/Complainant
And:
Durgambica Chit Fund Pvt. Ltd., Rep., by its Chairman and Managing Director, Rep., by Shri.P.Nageswara Rao ... JDR/Opposite Party

SUMMONS TO JDR/OPPOSITE PARTY BY SUBSTITUTE SERVICE

To,
JDR/OPPOSITE PARTY
Durgambica Chit Fund Pvt. Ltd., Rep., by its Chairman and Managing Director, Rep., by Shri P.Nageswara Rao, S/o. Not known to complainant, Hindu, aged about 50 Years, D.No.47-9-3, Satyam Plaza, Flat No.302, 3rd Line, Dwarakanagar, Visakhapatnam-16.

It is directed by the Hon'ble District Consumers Redressal Commission-II at Visakhapatnam vide its Orders Dated 20-10-2023 in EA No.35/2023 in CC No. 194/2019 to cause Service of Summons/ Notice by way of Publication in this newspaper, as you i.e.. JDR/Opposite Party avoided to receive the Summons/ Notice sent through the Hon'ble District Consumers Redressal Commission-II at Visakhapatnam previously.

Hence, please take notice that you the JDR/Opposite Party is hereby sought to appear before the Hon'ble District Consumers Redressal Commission-II at Visakhapatnam on **16-11-2023 at 10:30 A.M** and express your pleas against the same. If you fail to appear on 16-11-2023 at 10:30 A.M either in person or through your Advocate the above matter will be decided in your absence by the Hon'ble District Consumers Redressal Commission-II at Visakhapamam

Hence, this Notice by substituted Service in this Newspaper.

Sri. P.VEERRAJU
Ms. A.SAI MOUNIKA
Advocates, Visakhapatnam
Visakhapatnam
Date : 03-11-2023

IN THE HONOURABLE DISTRICT CONSUMERS REDRESSAL COMMISSION-II AT VISAKHAPATNAM
E.A NO. 44/2023 IN CC NO.192/2019

Between:
Smt.Pyla Satyavathi ...DHR/Complainant
And:
Durgambica Chit Fund Pvt. Ltd., Rep., by its Chairman and Managing Director, Rep., by Shri.P.Nageswara Rao ... JDR/Opposite Party

SUMMONS TO JDR/OPPOSITE PARTY BY SUBSTITUTE SERVICE

To,
JDR/OPPOSITE PARTY
Durgambica Chit Fund Pvt. Ltd., Rep., by its Chairman and Managing Director, Rep., by Shri.P.Nageswara Rao, S/o. Not known to complainant, Hindu, aged about 50 Years, D.No.47-9-3, Satyam Plaza, Flat No.302, 3 Line, Dwarakanagar, Visakhapatnam-16.

It is directed by the Hon'ble District Consumers Redressal Commission-II at Visakhapatnam vide its Orders Dated 20-10-2023 in EA No.44/2023 in CC No.192/2019 to cause Service of Summons/Notice by way of Publication in this newspaper, as you i.e... JDR/Opposite Party avoided to receive the Summons/Notice sent through the Hon'ble District Consumers Redressal Commission-II at Visakhapatnam previously.

Hence, please take notice that you the JDR/Opposite Party is hereby sought to appear before the Hon'ble District Consumers Redressal Commission-II at Visakhapatnam on **16-11-2023 at 10:30 A.M** and express your pleas against the same. If you fail to appear on **16-11-2023 at 10:30 A.M** either in person or through your Advocate the above matter will be decided in your absence by the Hon'ble District Consumers Redressal Commission-II at Visakhapatnam.

Hence, this Notice by substituted Service in this Newspaper.

Sri. P.VEERRAJU
Ms. A.SAI MOUNIKA
Advocates, Visakhapatnam
Visakhapatnam
Date : 03-11-2023

అప్పీల్ నోటీసు
మహారాజశ్రీ గాజువాక 13వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
A.S. No. 36 / 2018

Between:
Boddu Annapuram ... Appellant
And:
Matukumalli Sudha Rani etc ... Respondents

2nd Respondent :
M/s. Sri Vijaya Lakshmi Co-Operative House Building Society Ltd., No.B 1858, CBM Compound, Rep. by its Secretary C.B.M. Compound Visakhapatnam.

పై నెంబరు అప్పీలుతో మీ హాజరు నిమిత్తం పై కోర్టు వారు **తే:15-11-2023దీకి** వాయిదా వేసియున్నారు. కావున ఆరోజు **ఉదయం 10-30ని॥లకు** మీరు స్వయంగా గాని లేక మీ తరపున లాయరుగారు గాని పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపు కొనవలెను. లేనిచో మీ పరోక్షమందు పై నెంబరు అప్పీలు తీర్మానించబడునని ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియ జేయడమైనది.

(బై కోర్టు ఆర్డరు)
ఎ.వి.ఎస్.భవాని ప్రసాద్
అడ్వకేట్,
అనకాపల్లి జిల్లా.

మహారాజశ్రీ అనకాపల్లి ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. 26/2022 in O.S. 542/2014

పలకా శంకరరావు ... **D.H.R.**
మంత్రి అప్పలనాయుడు ... **J.D.R.**

వేలం ప్రకటన

ఇందుమూలంగా యావన్మంది ప్రజలకు తెలియ జేయునది ఏమనగా పై నెంబరు అమలులో డిహెచ్ఆర్‌కు రావల్సిన అమలు బాకీని చెల్లించకపోవుటచే జె.డి.ఆర్. యొక్క ఈ దిగువ షెడ్యూల్ ఆస్థిని పై కోర్టు వారు **23-11-2023వ తేదీని** వేలం వేయుదురు. కావున ఆరోజు **ఉదయం 10-30 ని॥లకు** పై కోర్టులో హాజరై కోర్టు షరతులకు లోబడి వేలంలో పాల్గొని పాడుకొనవలెను.

షెడ్యూల్ ఆస్థి

Rebaka Village, Anakapalle District, Sabbavarama Sub Registry, Anakapalle Sy.No. 50/7, an extent bounded by
East : Land of Kasireddy Nookaratnam
West: Land of Mantri Appalanaidu, S/o. Sanyasi Naidu
South: Land of Mantri Demudu
North: Land of Mantri Appala Naidu S/o. Sanyasi Naidu
DHR Value : Rs. 5,00,000/-
Amin Value : Rs. 52,50,000/-
Market Value : Rs. 15,40,000/-
JDR Value : Not Mentioned

K.SANDEEP
R.A.NAIDU
Advocates, Anakapalle.

IN THE HONOURABLE COURT OF THE VII ADDITIONAL DISTRICT JUDGE AT VISAKHAPATNAM
I.A.No.856/2022 in A.S.No.137/2018

Between:
Balla Siva Sundara Rao .... Petitioner / Appellant
And:
1.Sri Balla Veerabhadra Swamy, (Expired)
2.Sri Y.V.Ganeswara Rao,
3.Sri Ashok Bose,
4.Sri Balla Sanyasi Rao ....Respondents

NOTICE TO PROPOSED RESPONDENTS:

R-6: Smt.Balla Sunitha, Daughter of Late Balla Veerabhadra Swamy, Hindu, aged 50 years, Residing at D.No.2-190, Upstair Portion, Srinivasa Nagar, Near Baji Junction, Gopalapatnam, Visakhapatnam.
R-7: Smt.Balla Sunanda, Daughter of Late Balla Veerabhadra Swamy Hindu, aged 48 years, Residing at D.No.2-190, Upstair Portion, Srinivasa Nagar, Near Baji Junction, Gopalapatnam, Visakhapatnam.

NOTICE

Please take notice the petitioner appellant filed the above appeal to set-aside the decree and judgment, Dt.21-09-2017 in O.S.No.447/2013 on the file of the Honourable V Additional Senior Civil Judge, Visakhapatnam and during pendency of the proceedings the 1st respondent was expired and hence the petitioner appellant filed the above petition to add the wife and children i.e., proposed R-5 to R-7. 5th Respondent received the notice and set-exparty. If you got any objection to appear before the above Honourable Court at **10-30 A.M., on 10-11-2023** in person or through your counsel/ advocate without fail, otherwise the matter will be decided in your absence.

J.A.NAIDU
Advocate and Ex. Public Prosecutor
Visakhapatnam
Cell : 9440428782, 7702257730
Visakhapatnam
Dt. 3-11-2023

'గీతం'లో జాతీయస్థాయి యువ సమ్మేళనం

ప్రజాశక్తి- మధురవాడ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగానికి అనుబంధంగా సైన్స్ అండ్ ఇంజనీరింగ్ రీసెర్చి బోర్డు (సెర్బ్), ఇండియన్ నేషనల్ అకాడమి ఆఫ్ ఇంజనీరింగ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి యువ సమ్మేళనం 'యూత్ కాన్‌క్లేవ్ -2023' శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. 'ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ ఫర్ గ్లోబల్ ఛాలెంజస్' పేరుతో జరుగుతున్నయువ సమ్మేళనంలో వివిధ రాష్ట్రాల ఐఐటి, ఎన్ఐటిల నుంచి పరిశోధకులు, యువ ఇంజనీర్లు పెద్దఎత్తున హాజరయ్యారు. ఈసందర్భంగా విశాఖ స్టీల్‌ప్లాంట్ సిఎండి అతుల్ భట్ మాట్లాడుతూ నూతన సాంకేతిక పరిజ్ఞానం, ఆవిష్కరణల ద్వారా దేశ ఆర్థిక పురోభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపాలని, ముఖ్యంగా ప్రమాదకర పరిస్థితులలో పనిచేయడానికి కృత్రిమ మేధ, రోబోటిక్స్ వంటివి అభివృద్ధి చేయాలన్నారు. ఉక్కు పరిశ్రమలలో సివిల్ నుంచి ఐటి వరకు వివిధ ఇంజనీరింగ్ విభాగాల అవసరం ఉందన్నారు. . దీంతో గ్రీన్ స్టీల్ నినాదంతో స్టీల్‌ప్లాంట్‌లో విద్యుత్ వినియోగం నుంచి నీటి వనరుల వాడకం వరకు నూతన సాంకేతిక పరిజ్ఞానంపై దృష్టి నిలిపామన్నారు. ఐఐటి తిరుపతి డైరక్టర్ ప్రొఫెసర్ కె.ఎన్.సత్యనారాయణ మాట్లాడుతూ నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి ప్రభుత్వం రూ.28 వేల కోట్లతో దేశ వ్యాప్తంగా 25 టెక్నాలజీ ఇన్నోవేషన్ హబ్‌లను ఏర్పాటు చేసిందన్నారు. ఇండియన్ నేషనల్ అకాడమి ఆఫ్ ఇంజనీరింగ్ (ఐఎన్ఎఇ) జాతీయ అధ్యక్షుడు ప్రొఫెసర్ ఇంద్రనీల్ మన్నా మాట్లాడుతూ దేశంలో ఇంజనీరింగ్ విద్యను అభ్యసించే విద్యార్థుల నుంచి పరిశోధనలు జరిపే సాంకేతిక నిపుణుల వరకు అందరితో కలిసి తాము పనిచేస్తున్నామన్నారు. గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం, గీతం కార్యదర్శి ఎమ్.భరద్వాజ్, ప్రోవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరక్టర్ ప్రొఫెసర్ కె.నాగేంద్రప్రసాద్, గీతం రీసెర్చి డెవలప్‌మెంట్ సెల్ డైరక్టర్ ప్రొఫెసర్ రాజాపప్ప. మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి ప్రొఫెసర్ వి.శ్రీనివాస్‌లతోపాటు పరిశోధకులు, యువ ఇంజనీర్లు, స్టార్టప్‌పై ఆసక్తి గల యువత దాదాపు 500 మంది యువ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ యువ సమ్మేళనంలో ఆరోగ్యరంగం, అంతరిక్ష రంగం రోబోటిక్స్, గ్రీన్ ఎనర్జీ స్టోరేజ్, స్మార్ట్‌సిటీ అర్బన్‌ప్లానింగ్, బయోమెడికల్ ఇంజనీరింగ్ వంటి రంగాలపై ప్రముఖుల ప్రసంగాలను ఏర్పాటు చేసారు. అలాగే స్టార్టప్‌ల ప్రదర్శన, నమూనా ఇంజనీరింగ్ ప్రాజెక్టుల పారిశ్రామిక ఉత్పత్తుల ప్రదర్శన ఆకట్టుకున్నాయి.

యూత్ కాన్‌క్లేవ్‌లో మాట్లాడుతున్న ఉక్కు సిఎండి అతుల్ భట్

పార్కు స్థలం కాపాడాలని నిరసన

ప్రజాశక్తి -పిఎం పాలెం : జివిఎంసి ఆరో వార్డు ఎమ్మెస్సార్ లేఅవుట్ సమీపంలో నిబంధనలకు విరుద్ధంగా భూబదలాయింపు పేరుతో వైసిపి నేతకు కట్టబెట్టిన బటర్‌ఫ్లై థీమ్ పార్కు స్థలాన్ని కాపాడాలని 22వ వార్డు కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం జివిఎంసి రెండో జోనల్ కార్యాలయం కమిషనర్ గది బయట తలుపులకు అడ్డంగా దాదాపు రెండు గంటలపాటు నేలపైనే కూర్చొని నిరసన చేపట్టారు. పార్కు అభివృద్ధికి రూ.94లక్షల నిధులు కేటాయించి, కాంట్రాక్టు అప్పగించినా పనుల్లో అలసత్వం చేస్తున్నారని ఆరోపించారు. కోర్టుల ఆదేశాలు, నిబంధనలన్నీ బేఖాతరుచేస్తూ జివిఎంసి స్థలాన్ని వైసిపి నేతకు అప్పనంగా అప్పజెపుతున్నారని మండిపడ్డారు. పార్కు స్థలం పరిరక్షణకు చుట్టూ గోడ కట్టాలని జివిఎంసి కమిషనర్ సాయికాంత్‌వర్మ, సిసిపి ఆదేశాలిచ్చినా కిందిస్థాయి సిబ్బంది పట్టించుకోకపోవడం దారుణమన్నారు. కార్పొరేటర్ మూర్తియాదవ్ నిరసనతో కదిలిన జివిఎంసి ఇంజనీరింగ్ అధికారులు ఎస్ఇ శ్యాంసన్ రాజు, ఇఇ శాంతిరాజు, డిఇ వంశీలు పార్కు వద్దకు చేరుకుని, పార్కు వద్ద అనధికారికంగా నిర్మాణం చేపడుతున్న గోడను కూల్చేశారు. పార్కుకు కేటాయించిన స్థలం హద్దుల్లో రక్షణ గోడ నిర్మాణానికి చర్యలు ప్రారంభించారు.

ఘాట్‌రోడ్డుకు నిధులు మంజూరు

ప్రజాశక్తి -పద్మనాభం: పద్మనాభంలోని అనంత పద్మనాభస్వామి. కొండపై ఘాట్‌రోడ్డు నిర్మాణానికి రూ.ఐదు కోట్ల పంచాయతీరాజ్ నిధులు మంజూరైనట్లు ఎంపిపి కె.రాంబాబు తెలిపారు. ఈ మేరకు ఆన్‌లైన్‌లో కాంట్రాక్టింగ్‌కు నోటిఫికేషన్ విడుదలైందన్నారు. మరో 15రోజుల్లో పనులు ప్రారంభం కానున్నాయని వెల్లడించారు. అలాగే రేవిడి పిహెచ్‌సిని ఆరు పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేసి, భవనాల నిర్మాణానికి రూ.9.50 లక్షలు మంజూరు చేశారన్నారు. అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి జగన్, స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావుకు ధన్యవాదాలు తెలిపారు. జెడ్‌పిటిసి సుంకర గిరిబాబు ఉన్నారు.

కెఎన్ఆర్‌కు రాజ్‌మాత భారత్ పురస్కారం

ప్రజాశక్తి -గాజువాక : గాజువాక చెందిన సాహితీ కంప్యూటర్స్ అధినేత కరణం రెడ్డి నర్సింగరావు రాజమాత భారత్ గౌరవ పురస్కారానికి ఎంపికయ్యారు. ఈ నెల 5న న్యూఢిల్లీలో అశోకా రోడ్డు వైఎంసిఎ హాల్‌లో జరిగే కార్యక్రమంలో ఈ అవార్డును ప్రదానం చేయనున్నారు. తన సామాజిక సేవలను గుర్తించి అవార్డుకు ఎంపిక చేసిన సంస్థ ప్రతినిధులకు కెఎన్ఆర్ ధన్యవాదాలు తెలిపారు. దేశవ్యాప్తంగా విభిన్నరంగాలలో విశేష సేవలందించిన పలువురికి ఈ అవార్డులు అందజేస్తున్నారు.

కొత్తవలసలో టిడిపి ప్రజా వేదిక

ఇంటింటా బ్రోచర్లను ఇస్తున్న రాజుబాబు

ప్రజాశక్తి- భీమునిపట్నం : జివిఎంసి నాలుగో వార్డు కొత్తవలసలో శుక్రవారం టిడిపి ప్రజావేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కోరాడ రాజబాబు మాట్లాడుతూ, వైసిపి అధికారంలోకి వచ్చాక అన్ని ధరలు, ఛార్జీలు, పన్నులు విపరీతంగా పెరిగాయన్నారు. విపక్ష నేతలపైనా, ప్రశ్నించేవారిపై వేధింపులు, అక్రమ కేసులతో అరాచక పాలన సాగించారని ధ్వజమెత్తారు. రానున్న ఎన్నికల్లో టిడిపి విజయం తథ్యమని, అధికారంలోకి రాగానే అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, నాల్గో వార్డు అధ్యక్షులు పాసి నరసింగరావు, ప్రధాన కార్యదర్శి దీపుల్లు శ్రీనివాస్, తెలుగు యువత ఉపాధ్యక్షులు పాసి త్రినాథ్ కుమార్ పాల్గొన్నారు. ముందుగా గ్రామంలో ఇంటింటికి వెళ్లి టిడిపి మినీ మేనిఫెస్టో బ్రోచర్లను అందజేశారు.

దొంగతనాలపై అప్రమత్తత అవసరం

అవగాహన కల్పిస్తున్న ఎసిపి ఎ.వెంకటరావు

ప్రజాశక్తి - ఆరిలోవ : దొంగతనాలు, సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని క్రైమ్ ఎసిపి ఎ.వెంకటరావు సూచించారు. శుక్రవారం క్రైమ్ డిసిపి నాగన్న ఆదేశాల మేరకు పెదగదిలి సామాజిక భవనంలో నేరాలు, వాటి నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా క్రైమ్ ఎసిపి వెంకటరావు మాట్లాడుతూ పండగ సమయాల్లో ఊరు వెళ్ళే వారు ఇంట్లో విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లడం మంచిదన్నారు. పోలీసులకు సమాచారమిస్తే ఆ ప్రాంతంలో నిఘా పెట్టేందుకు ఆస్కారముంటుందన్నారు. కార్యక్రమంలో ద్వారకా డివిజన్ క్రైమ్ సిఐ ఇమ్మాన్యుయేల్ రాజు, ఆరిలోవ క్రైమ్ ఎస్ఐ రుక్మాంగధరావు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

కృష్ణంనాయుడుకు ఘననివాళి

కృష్ణంనాయుడుకు నివాళులర్పిస్తున్న పలువురు

ప్రజాశక్తి -మధురవాడ : చంద్రంపాలెం జాతర గట్టు దుర్గాలమ్మ ఆలయ పూర్వ ధర్మకర్త పిల్లా కృష్ణంనాయుడు ప్రథమ వర్ధంతి సందర్భంగా శుక్రవారం గ్రామ రచ్చబండ వద్ద ఆయన చిత్రపటానికి కుటుంబసభ్యులు, స్థానికులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కృష్ణంనాయుడు భార్య పిల్లాఅమ్మాజీ, సోదరుడు పిల్లా రాము, కుమారులు చంద్రశేఖర్, మహేష్, బంధు మిత్రులు , చంద్రంపాలెం గ్రామ పెద్దలు, దుర్గాలమ్మ ఆలయ కమిటీ ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, చంద్రంపాలెం గ్రామస్తులు పాల్గొన్నారు.

అన్నసమారాధన

ప్రజాశక్తి- ఆనందపురం: దసరా మహోత్సవాలలో భాగంగా ఆనందపురం ధనియాలవీధిలో దుర్గాభవాని యువసేన సేవా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం అన్నసంతర్పణ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ చందక లక్ష్మి ప్రారంభించిన కార్యక్రమంలో రెండు వేలమందికి పైగా అన్నప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో యువజన సేవా సంఘం సభ్యులు కొండ్రోతు కనకరాజు, ధనియాల రాజు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

6న సాధికార బస్సు యాత్ర

ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి

ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి

ప్రజాశక్తి -గాజువాక: ఈనెల ఆరవ తేదీన పాత గాజువాక జంక్షన్‌లో చేపట్టనున్న వైసిపి సాధికార బస్సుయాత్ర ఏర్పాట్లను శుక్రవారం ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి పరిశీలించారు. బహిరంగ సభకు అనుకూలమైన ప్రదేశం, ఏర్పాట్లను పరిశీలించారు. గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, నియోజవర్గ ఇన్చార్జి తిప్పల దేవన రెడ్డి పాల్గొన్నారు.

అప్పన్నను దర్శించిన ప్రముఖులు

ప్రజాశక్తి- సింహాచలం: సింహాద్రి అప్పన్నను శుక్రవారం పలువురు ప్రముఖులు వేర్వేరుగా దర్శించుకున్నారు. జాయింట్ సెక్రెటరీ, ఫైనాన్స్ అడ్వైజర్ రిచా మిశ్రా, ఎపి ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషనర్ ఠాగూర్ రామ్ సింగ్, ఎపిఇపిడిసిఎల్ డైరెక్టర్ ఎవి.సూర్యప్రతాప్ స్వామి దర్శనానికి రాగా, వారికి ఆలయ ఇఒ సింగాల శ్రీనివాసమూర్తి ఆలయ సాంప్రదాయ ప్రకారం స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం స్వామి ప్రసాదాన్ని అందించారు.

నేరాలు ఘోరాలు

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతి

ప్రజాశక్తి -నక్కపల్లి :మండలంలోని ఉద్దండపురం జాతీయ రహదారిపై శుక్రవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందినట్లు ఎస్ఐ విభూషణరావు తెలిపారు. కాకినాడ జిల్లా పందూరుకు చెందిన నేదూరి అమ్మిరాజు బైక్ పై నక్కపల్లి వస్తుండగా ఉద్దండపురం వద్ద వెనుక నుండి వస్తున్న లారీ ఢీకొనడంతో అమ్మిరాజు అక్కడికక్కడే మృతి చెందాడని, ఈ ఘటనలో లారీ బోల్తా పడిందని ఎస్ఐ వెల్లడించారు. గురువారం రాత్రి పిఎల్ పురం నుండి ప్రగడ నాశ్వరరావు బైక్‌పై వస్తున్నాడు. గొడిచెర్ల జాతీయ రహదారిపై గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో నాగేశ్వరరావు అక్కడికక్కడే మృతి చెందాడని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విభూషణరావు వెల్లడించారు

40 నిమిషాల్లో చోరీ బంగారం రికవరీ

ప్రజాశక్తి- పెందుర్తి : సినీ ఫక్కీలో చోరీ చేసిన కిలాడి లేడీలను పెందుర్తి క్రైమ్ పోలీసులు పట్టుకున్నారు. 95 వ వార్డు లక్ష్మీపురంలో నివాసం ఉంటున్న రౌతు సత్యవతి శనివారం కాశీ ప్రయాణానికి ఏర్పాట్లు చేసుకున్నారు తెలిసిన బంధువులు వద్దకు వెళ్ళి తన వద్దన్న 15 తులాల బంగారాన్ని దాచుకుందామని బయలుదేరగా, వేపకుంట దాటిన వెంటనే ఇద్దరు మహిళలు ఆమె కళ్ళుగప్పి ఆ బంగారాన్ని దొంగిలించారు. ఆమె లబోదిబోమంటూ పెందుర్తి క్రైమ్ పోలీసులను ఆశ్రయించింది. దీంతో పెందుర్తి పోలీసులు వెంటనే స్పందించి, 40 నిమిషాల్లోనే చాకచక్యంగా ఇద్దరు మహిళలను అదుపులోకి తీసుకొని బంగారం స్వాధీనం చేసుకున్నారు.

నార్త్‌జోన్ ట్రాఫిక్ సిఐగా వెంకటరావు

ప్రజాశక్తి -మధురవాడ: నార్త్ జోన్ ట్రాఫిక్ సిఐగా సిహెచ్ వెంకటరావు శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నార్త్‌జోన్ పరిధిలోని ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పిఎం పాలెం క్రికెట్ స్టేడియం, కార్‌షెడ్, కొమ్మాది జంక్షన్, ఆనందపురం కూడలితో పాటు నార్త్‌జోన్ పరిధిలో ఉన్న జాతీయ రహదారిలో ఉదయం సాయంత్రం వేళల్లో ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసి ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.బీచ్ రోడ్‌లోబీచ్ పెట్రోల్ వెహికల్‌తో గస్తీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పిఎం పాలెం శాంతిభద్రతల ఎస్ఐగా పనిచేస్తున్న వెంకటరావుకు ప్రమోషన్‌పై ట్రాఫిక్ సిఐగా నియమించారు.

న్యూపోర్ట్ సిఐగా ఎర్రం నాయుడు

ప్రజాశక్తి -గాజువాక: న్యూపోర్ట్ పోలీస్‌స్టేషన్ సిఐగా వివిసిఎం ఎర్రంనాయుడు శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల బదిలీల్లో భాగంగా ఇక్కడ సిఐను బదిలీ చేయగా, కొత్త సిఐగా ఎర్రంనాయుడును నియమించగా, ఆయన విధుల్లో చేరారు.

పలు వార్డుల్లో గడపగడపకూ...

సంక్షేమ పథకాలపై వివరిస్తున్న ఎంపీ ఎంవీవీ

ప్రజాశక్తి-ఆరిలోవ : 12వ వార్డుల్లో కార్పొరేటర్ అక్కరమాని రోహిణి ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో వైసిపి తూర్పు సమన్వయకర్త, ఎంపి ఎంవివి సత్యనారాయణ పాల్గొన్నారు.. ఇంటింటికి వెళ్ళి స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు సత్తి మందారెడ్డి, కన్నేటి సుబ్బారెడ్డి, చొక్కర శేఖర్ పాల్గొన్నారు.

సీతమ్మధార : జివిఎంసి 25వ వార్డు రెల్లివీధి-1 సచివాలయం సీతంపేట, మధురానగర్, చాకలిగెడ్డ ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త, కె.కె రాజు. 25వ వార్డు కార్పొరేటర్ సారిపల్లి గోవింద్‌ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.డైరెక్టర్ రాయుడు శ్రీను, జెసిఎస్ మండల కన్వీనర్ వసంతల అప్పారావు, బోగవల్లి గోవింద్, హరికృష్ణ, ముచ్చల సంతోష్, వెంకటేష్, అశోక్, అప్పన్న, గౌరీనాయుడు, కొండలరావు పాల్గొన్నారు.

వైద్య సిబ్బందికి లాంగ్ సర్వీస్ అవార్డులు

అవార్డు గ్రహీతలతో హాస్పిటల్ హెచ్ఒడి, మెడికల్ జిఎం

ప్రజాశక్తి-ఉక్కునగరం : విశాఖ స్టీల్‌ప్లాంట్ జనరల్ ఆసుపత్రిలో 2022నాటికి పాతికేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న పలువురు సిబ్బందికి ఆసుపత్రి హెచ్ఒడి డాక్టర్ కెహెచ్.ప్రకాష్, మెడికల్ జిఎం డాక్టర్ ఎపి నవీన్‌కుమార్ అవార్డులు అందజేశారు. అవార్డులు అందుకున్న వారిలో ర్యూస్సీ మేరీ, జెజివి రత్నం, ఆకుల రవణమ్మ, శారద, లక్ష్మీదేవి, చంద్రన్ రూత్(స్పోర్ట్స్) ఉన్నారు. కార్యక్రమంలో హెచ్ఆర్ విభాగం నుంచి కర్రి ధర్మారావు, డాక్టర్ సారంగి, డాక్టర్ గిరిధర్, డాక్టర్ సుధ, మల్లేశ్వరి, కె.గోపాలకృష్ణ, జెర్రిపోతుల మోహన్‌కుమార్, సుందరమణి, భాస్కర్ పాల్గొన్నారు

'విశాఖ'లో ముగిసిన వర్క్‌షాప్

ప్రజాశక్తి- వేపగుంట : నరవలోని విశాఖ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో మెకానికల్ ఇంజినీరింగ్ విద్యార్థులు ఎనాలసిస్‌పై ఐదురోజుల వర్క్‌షాప్ శుక్రవారంతో ముగిసింది. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.శ్రీధర్‌పట్నాయక్ జ్యోతిప్రజ్వలనతో ప్రారంభించిన వర్క్‌షాప్‌లో డైనో పిటిఎస్ డిజైన్ అండ్ ఇంజినీరింగ్ సొల్యూషన్స్ డైరెక్టర్ ప్రకాశ్ ఇంటూరి పాల్గొని విద్యార్థులకు అడ్వాన్స్‌డ్ స్టిములేషన్స్ ఇన్ అనాలసిస్ వర్క్‌బెంచ్ అంశంపై అవగాహన కల్పించారు. థర్మల్ అనాలసిస్, ఎక్స్‌ప్లిక్ట్ డైనమిక్ అనాలసిస్,కార్ క్రాష్ అనాలసిస్, సిడి ప్రోసీజర్ విత్ 2డి స్టడీ అండ్ ట్రాన్సియెంట్ అనాలసిస్ అంశాలపై క్షుణ్ణంగా వివరిచారు.వర్క్‌షాప్‌లో మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ టి.సత్యనారాయణ, ఆర్అండ్‌డి డైరెక్టర్ డాక్టర్ శ్రీరాం వికాస్,వివిధ విభాధిపతులు, పలు ఇంజినీరింగ్ కాలేజీల విద్యార్థులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

శంకుస్థాపన చేస్తున్న మేయర్ వెంకటకుమారి, కెకె.రాజు

ప్రజాశక్తి- మాధవధార : 51వ వార్డు మాధవదార, వుడా కోలని, రాజీవ్ నగర్, చిట్టిబాబు కాలనీల్లో రూ.1.77కోట్లతో పలు బిటి, సిసి రోడ్లు, డ్రైనేజీలు, ఇతర అభివృద్ధి పనులకు నగర మేయర్ గొలగాని హరివెంకట కుమారి, విశాఖ ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె.రాజు శంకుస్థాపన చేశారు. శుక్రవారం మాధవధార వుడా కాలనీలో స్థానిక రెయ్యి వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఏఇ మచ్చిరాజు, డిఇఇ భరణి, ఎఇఇ రత్నాకర్, వైసిపి మండలఅధ్యక్షులు కృష్ణారావు మాస్టర్, మహిళా నేత పేడాడ రమణికుమారి, డైరెక్టర్లు పైడి శ్రీను, డిడ్డి రమేష్, ప్రసన్న రెడ్డి, స్థానిక నాయకులు పైడి ప్రతాప్, తిరుమలరావు, అంబటి శైలేష్, మెట్ట దమయంతి, కరిమిరెడ్డి శ్యామ్, రత్నం, వరలక్ష్మి, పి చంద్రశేఖర్ రెడ్డి, రాజేశ్వరరావు పాల్గొన్నారు

ఉక్కు సిఎండిని కలిసిన గంగారావు

విశాఖ స్టీల్‌ప్లాంట్ సిఎండి అతుల్ భట్‌ను, జివిఎంసిలో సిపిఎం ఫ్లోర్‌లీడర్, 78వ వార్డు ఉక్కునగరం కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు కలిశారు. పలు అంశాలపై చర్చించారు. (ప్రజాశక్తి- విశాఖపట్నం)

దాడి కారకులను అరెస్ట్ చేయాలి

కెవిపిఎస్ ఆధ్వర్యాన ధర్నా

ప్రజాశక్తి- సీతమ్మధార : దళిత మహిళపై దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలని, రాజకీయ ఒత్తిళ్లకు లొంగి పోలీసులు కేసు నిర్వీర్యం చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో తాటిచెట్లపాలెం జంక్షన్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద బాధితులు, ప్రజాసంఘాలు ధర్నా నిర్వహించారు. తాటిచెట్లపాలెం లక్ష్మీనారాయణపురంలో పాన్‌షాప్ పెట్టుకుని జీవనం సాగిస్తున్న రెల్లి కులానికి చెందిన కుప్పిలి రాము, అనసూయ దంపతులు, గతేడాది డిసెంబర్ 1న రాత్రి దుకాణం మూసేసి ఇంటికి వెళుతున్న సమయంలో అగ్రకులానికి చెందిన వైసిపి కార్యకర్త మద్యం మత్తులో మందు తాగేందుకు డబ్బులు డిమాండ్ చేయగా, ఇవ్వనన్నందుకు కులం పేరుతో దూషించడంతోపాటు దాడి చేసి కొట్టాడని ఆరోపించారు. పలు ఆందోళన తర్వాత దీనిపై నాలుగో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసినా, ఎసిపి ఆధ్వర్యంలో మొక్కుబడి దర్యాప్తు చేసి కేసు

ధర్నా చేస్తున్న బాధితులు, ప్రజాసంఘాల నేతలు

మూసేశారని ఆరోపించారు. కేసును మళ్లీ నమోదు, దర్యాప్తు చేసి తగు చర్యలు చేపట్టాలని బాధితులు, ప్రజాసంఘాల నేతలు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మద్దెల సుబ్బన్న, డివైఎఫ్ఐ నాయకులు రాజు , గిరిజన సంఘం నాయకులు గౌరీష్ సిఐటియు నాయకులు అప్పలరాజు గారు, దళిత సంఘం నాయకులు చింతాడ సూర్యం, దళితులు పాల్గొన్నారు

కాంట్రాక్టర్లకు యంత్రాలను అప్పగించొద్దు

హెచ్ఒడికి సమస్యను విన్నవిస్తున్న సిఐటియు నేతలు

సిఐటియు ఆధ్వర్యంలో హెచ్ఒడికి వినతి

ప్రజాశక్తి-ఉక్కునగరం :స్టీల్‌ప్లాంట్‌లోని ఇంజినీరింగ్ షాప్స్‌లో యంత్రాలను కాంట్రాక్టర్లకు అప్పగించాలని యాజమాన్యం తీసుకున్న నిర్ణయాన్నితక్షణమే ఉపసంహరించుకోవాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆ విభాగం హెచ్ఒడిని కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు.అత్యంత అధునాతనమైన కోట్లాది రూపాయలు విలువచేసే యంత్రాలను కాంట్రాక్టర్లకు అప్పగించడం సరైంది కాదన్నారు. దీనివల్ల యంత్రాలు పాడైపోయే అవకాశం ఉందని వివరించారు. ఇంజినీరింగ్ షాప్స్ కార్మికులు అత్యంత నైపుణ్యంతో పనిచేస్తున్నారని. స్టీల్‌ప్లాంట్ ఆధ్వర్యంలో శాశ్వత కార్మికులతో ఇంజనీరింగ్ షాప్స్‌లోని యంత్రాలను నిర్వహించాలని కోరారు. యాజమాన్యం ఏకపక్షంగా స్టీల్ ప్లాంట్‌కు నష్టం చేకూర్చేటువంటి విధానాలను అవలంబిస్తే కార్మికుల నుంచి ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో స్టీల్‌ప్లాంట్ సిఐటియు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వైటి దాస్, యువి రామస్వామి, నీలకంఠరావు, ఎం.పెంటయ్య, జి.ఎంబెర్ట్, ప్రదీప్ రాజు, కనకరాజు, ఎల్‌వియస్ రెడ్డి, ఆర్ రామారావు, ఎం నరసింహారావు పాల్గొన్నారు.

8న విద్యాసంస్థల బంద్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- పెందుర్తి : కడపలో స్టీల్‌ప్లాంట్ ఏర్పాటు డిమాండ్‌తోపాటు విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కార్మిక సంఘాల దీక్షలు వెయ్యి రోజులు పూర్తవుతున్న సందర్భంగా ఈ నెల 8న రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌కు విద్యార్థి, యువజన సంఘాలు పిలుపునిచ్చాయి. శుక్రవారం వేపగుంట జివిఎంసి జోనల్ కార్యాలయము వద్ద బంద్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా విద్యార్థి,యువజన సంఘాల నేతలు మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు చేపడుతున్న ఆందోళన పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చాలా ఉదాసీనంగా వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. కావాలనే స్టీల్‌ప్లాంట్‌ను నష్టాల్లోకి నెట్టి, ప్రయివేటుకు కట్టబెట్టాలని చూస్తున్నారని, పాలకుల కుతంత్రాలను ఎండగడతామని హెచ్చరించారు. బిజెపిని గద్దె దించేవరకు పోరాటం ఆగదన్నారు. విద్యాసంస్థల బంద్‌ను

పోస్టర్ ఆవిష్కరిస్తున్న యువజన, విద్యార్థి సంఘాల నేతలు

స్వచ్ఛందంగా జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎల్‌జె నాయుడు, ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి రాంబాబు, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎన్ శ్రీను, నాగరాజు, జీవన్, చరణ్, నితిన్ విద్యార్థి యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి- ములగాడ :ఓటర్ల నమోదు, తొలగింపులపై ప్రత్యేక దృష్టి సారించాలని వైసిపి పశ్చిమనియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనందకుమార్ కోరారు. శుక్రవారం కొత్త నక్కవానిపాలెంలోని పార్టీ కార్యాలయంలో పలు వార్డుల బిఎల్‌ఒలు, బూత్ సూపర్‌వైజర్లు, వార్డు పరిశీలకులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జివిఎంసి కోఆప్షన్ సభ్యులు బెహరా భాస్కరరావు, గొంతిన నాగేశ్వరరావు పాల్గొన్నారు.

సీతమ్మధార : ఉత్తర నియోజకవర్గ వైసిపి కార్యాలయంలో కార్పొరేటర్లు, మండల ఇన్‌ఛార్జిలు, డైరెక్టర్లుతో పార్టీ మండల కమిటీలు నియామకం, ఓటరు జాబితాల పరిశీలన, నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు తీరుపై సమన్వయకర్త కెకె.రాజు ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. అర్హులకు సంక్షేమ పథకాలను అందించాలని, పార్టీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ఓటర్ల జాబితా పరిశీలనపై దృష్టి పెట్టాలని

సమావేశంలో మాట్లాడుతున్న ఆడారి ఆనంద్ కుమార్

సూచించారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి చొక్కాకుల వెంకటరావు, డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, కంపా హనోక్, అల్లు శంకరరావు, కంటిపాము కామేశ్వరి, కె.అనిల్‌కుమార్ రాజు, సాడి పద్మారెడ్డి, సారిపల్లి గోవింద్, ఆళ్ల లీలావతిశ్రీనివాసరావు, పి.ఉషశ్రీ, వావిలపల్లి ప్రసాద్, రెయ్యి వెంకటరమణ, బర్కత్ అలీ, కె.వి.ఎన్ శశికళ, సేనాపతి అప్పారావు, జి.వి రమణి, కృష్ణారావు మాస్టర్, నీలి రవి, బులుసు జగదీశ్, అమర్ రెడ్డి, మురళి క్రిష్ణరెడ్డి, వసంతల అప్పారావు, పీలా వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

రైతుబజారు ఏర్పాటు చేయరూ..!

ప్రజాశక్తి-ఆనందపురం : ఆనందపురం కూడలిలో రైతు బజార్ ఏర్పాటుచేయాలని ఐద్వా నేత కె.నాగరాణి డిమాండ్ చేశారు. ఇదే కూడలిలో ఉత్తరాంధ్రలోనే మంచి పేరున్న పూలమార్కెట్ ఉన్నప్పటికీ, దీన్ని అనుకుని ఉన్న కూరగాయల మార్కెట్‌లో ధరలు చుక్కలు చూపిస్తున్నాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కాయగూరలు పండిస్తున్నారన్న మాటేగానీ, ధరలు మాత్రం విపరీతంగా ఉంటున్నాయన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం నిర్ణయించిన ధరకు కూరగాయలు వినియోగదారులకు అందాలంటే రైతుబజారు ఏర్పాటు చేయాలని కోరారు. ఈమేరకు స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు చొరవ చూపాలని కోరారు.

నేడు జ్ఞానేశ్వరరావు సంతాప సభ

ప్రజాశక్తి- విశాఖపట్నం : 34వ వార్డు తాడిచెట్లపాలేనికి చెందిన తెలుగుదేశం పార్టీ సభ్యులు, తమ తండ్రి అండిబోయిన జ్ఞానేశ్వరరావు సంతాపసభను ఈనెల4న తమ స్వగృహం వద్ద నిర్వహించనున్నట్లు భూలోకమ్మ ట్రావెల్స్ అండ్ కారు వాష్ యజమాని భగవత్ తెలిపారు. ఇటీవల తమ తండ్రి హఠాన్మరణం విషయం తెలిసిన పలువురు రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు పరామర్శించి సానుభూతి తెలిపారన్నారు. ఈ సందర్భంగా వారు ప్రజాశక్తితో మాట్లాడుతూ, తెలుగుదేశం సభ్యునిగా ఉన్న తమ తండ్రి జ్ఞానేశ్వరరావు అందరితో స్నేహపూర్వకంగా ఉండేవారని, వ్యక్తిగతంగా తమను ఎంతో క్రమశిక్షణగా పెంచారన్నారు. ఆయన మరణం తమ కుటుంబానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. మృతునికి భార్య కుమారి, పెద్ద కుమారుడు ఆదిత్య శివశంకర్, చిన్న కుమారుడు భగవత్ ఉన్నారు.

వేధింపులపై అంగన్వాడీల ధర్నా

ఆందోళన చేస్తున్న అంగన్వాడీలు

ప్రజాశక్తి -పద్మనాభం : వేధింపులకు గురిచేస్తున్న విలేకరిపై చర్యలు తీసుకోవాలని అంగన్వాడీ కార్యకర్తలపై చర్య తీసుకోవాలని మండలంలోని అంగన్వాడీలు కోరారు. శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టి, తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ప్రతిరోజూ అంగన్వాడీ కేంద్రాలకు వెళ్లి సరుకులు ఇవ్వాలని, ప్రతినెలా రూ.500 ముట్టజెప్పాలని ఒత్తిడి చేస్తున్నారని ఆరోపించారు. విలేకరిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

అగ్ని ప్రమాద బాధితులకు సాయం

బాధితులను పరామర్శిస్తున్న టిడిపి నేతలు

ప్రజాశక్తి -పద్మనాభం: మండలంలోని తునివలస గ్రామపంచాయతీలో మూడు రోజుల క్రితం అగ్నిప్రమాదంలో గ్యాస్ సిలెండర్ పేలడంతో ఇళ్లు దగ్ధమై సర్వం కోల్పోయిన బాధితులు రీసు రాము, రీసు బంగారయ్య కుటుంబాలను టిడిపి నేతలు పరామర్శించారు. బాధిత కుటుంబాలు విజయనగరంలో సిరిమాను సంబరాలకు వెళ్లిన సమయంలో ప్రమాదం జరగడంతో సర్వం కోల్పోయారు. గ్యాస్ సిలెండర్ పేలడంతో మంటలు ఆర్పేందుకు ఎవరూ దగ్గరకు రాకపోవడంతో రీసు రాము ఇంట్లో తులం బంగారం, రూ.50వేలు నగదు, బంగారయ్య ఇంట్లో అర తులం బంగారం, రూ.లక్ష నగదు కాలిపోయాయి. ఆధార్, రేషన్ కార్డులు, బ్యాంకు పాసుపుస్తకాలు, భూముల పుస్తకాలు ఇతరత్రా విలువైన సామగ్రి అగ్నికి ఆహుతయ్యింది. మండల టిడిపి అధ్యక్షుడు కోరాడ రమణ, మాజీ జెడ్‌పిటిసి కె.దామోదరరావు, మాజీ సర్పంచ్ ఆర్ఎఎన్.మూర్తి బాధితులను పరామర్శించి, నిత్యావసరాలు, బట్టలు, నగదు సాయం అందజేశారు.

సిపిఎం ప్రజా రక్షణ భేరిపై ప్రచారం

కార్మికుల్లో ప్రచారం చేస్తున్న శంకరరావు

ప్రజాశక్తి-అనకాపల్లి

అసమానతలు లేని అభివృద్ధి కోసం సిపిఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ప్రజా రక్షణ భేరి పేరున చేపట్టిన రాష్ట్రవ్యాప్త బస్సుయాత్రపై సిపిఎం నాయకులు శుక్రవారం విస్తృత ప్రచారం చేశారు. అనకాపల్లి మురా కార్మికుల వద్ద సభ నిర్వహించి యాత్ర ప్రాధాన్యత వివరించారు. గోడపత్రిక ఆవిష్కరించారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ శంకరరావు మాట్లాడుతూ ఈ బస్సు యాత్ర ఈ నెల 5న అనకాపల్లి చేరుకుంటుందని, ఇందులో కార్మికులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలపైనా, రాష్ట్రానికి మోడీ ప్రభుత్వం చేస్తున్న ద్రోహంపైనా, బిజెపికి రాష్ట్రంలోని అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి, జనసేన పార్టీలు వత్తాసు పలకడంపై ప్రజలను చైతన్యవంతం చేయడానికి ఈ బస్సు యాత్ర నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బోడి రాజు, శంకర్, రాము పాల్గొన్నారు.

అనకాపల్లి : సిపిఎం బస్సు యాత్ర ఈనెల 5న ఆదివారం ఉదయం 11గంటలకు అనకాపల్లి వస్తుందని, ఆ సందర్భంగా పెద నాలుగు రోడ్ల వద్ద జరుగు సభను జయప్రదం చేయాలని సిపిఎం మండల కన్వీనర్ గంటా శ్రీరామ్ పిలుపునిచ్చారు. స్థానిక గుండాల జంక్షన్, నీల ట్యాంక్ వద్ద శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం విభజన హామీలు అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలకు మోసం చేసిందని, ఆ పార్టీకి, దానికి మద్దతు ఇస్తున్న పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంతోష్, దుర్గ, పి.ఎస్.రావు పాల్గొన్నారు

కె.కోటపాడు : ఈనెల 15న విజయవాడలో జరుగు ప్రజా రక్షణభేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా నాయకులు గండి నాయిని బాబు పిలుపునిచ్చారు. మండలంలోని వారాడ, ఎ.కోడూరు, సూరెడ్డిపాలెం, ఆనందపురం, కె.కోటపాడు, గొండుపాలెం, చౌడువాడ తదితర గ్రామాలలో శుక్రవారం ప్రజలతో సమావేశాలు నిర్వహించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను తెలియజేశారు. అనంతరం పోస్టర్ విడుదల చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎర్ర దేముడు, రొంగలి ముత్యాల నాయుడు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం నాయకులు నాయనబాబు

పోస్టర్ ఆవిష్కరణ

ఎంవిపి కాలనీ : మద్దిలపాలెం పిఠాపురం కాలనీలో ఉన్న సిపిఎం విశాఖ జిల్లా కార్యాలయంలో శుక్రవారం ప్రజారక్షణ భేరి పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్‌కెఎస్‌వి.కుమార్ మాట్లాడుతూ, రాష్ట్రానికి ద్రోహం చేస్తున్న మతోన్మాద బిజెపిని ఓడించడం, బిజెపికి కొమ్ముకాస్తున్న రాష్ట్రంలోని వైసిపి, టిడిపి, జనసేన పార్టీల వైఖరిని వ్యతిరేకించాలని, రాష్ట్ర అభివృద్ధి, అసమానతలు లేని సమాజం కోసం సిపిఎంను బలపర్చాలని కోరుతూ ప్రజారక్షణ భేరి యాత్ర చేపట్టినట్లు తెలిపారు. బస్సుయాత్ర 4వ తేదీన విశాఖలో పూర్తిరోజు పర్యటిస్తుందని తెలిపారు. ఎన్ఎడి కొత్తరోడ్డు జంక్షన్‌లో ఉదయం 8 గంటలకు, కంచరపాలెం మెట్టు 9.30 గంటలకు, పూర్ణామార్కెట్ 11 గంటలకు, శ్రీహరిపురం 2.30 గంటలకు, గాజువాక 4 గంటలకు, కూర్మన్నపాలెంలో స్టీల్‌ప్లాంట్ దీక్షా శిబిరం వద్ద 5 గంటలకు సభలు జరుగుతాయని చెప్పారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ, కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం ఈ నెల 8న విద్యార్థి, యువజన సంఘాలు చేపట్టిన విద్యాసంస్థల రాష్ట్ర బంద్‌కు సిపిఎం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఈ మీడియా సమావేశంలో కమిటీ సభ్యులు యుఎస్ఎన్.రాజు, ఎల్‌జె.నాయుడు, వి.కృష్ణారావు పాల్గొన్నారు.

హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి పుష్పగుచ్ఛం అందించిన వీసీ

హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని కలిసిన వీసీ

ప్రజాశక్తి-సబ్బవరం : మండలంలోని స్థానిక దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ డి.సూర్యప్రకాశరావు ఈ నెల 1న యూనివర్సిటీ ఛాన్సలర్, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్‌ను, సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ ఎవి.శేషసాయిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ వ్యవహారాలను గురించి చర్చించినట్లు విసి ప్రొఫెసర్ సూర్యప్రకాశరావు తెలిపారు.

వీసీని కలిసిన న్యాయవాదులు

మండలంలోని దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం నూతన వైస్ చాన్సలర్‌గా నియమితులైన ఆచార్య దాసరి సూర్యప్రకాశరావును న్యాయవాదులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువతో కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఈ.గోపాలరావు, డాక్టర్ వై.అప్పారావు, డాక్టర్ పాయసం సురేష్, డాక్టర్ జగన్నాధరావు పాల్గొన్నారు.

హత్య కేసులో ముద్దాయికి జీవిత ఖైదు

ప్రజాశక్తి- అనకాపల్లి : హత్యానేరం కేసులో ముద్దాయికి జీవిత ఖైదు, రూ.2,500 జరిమానా విధిస్తూ విశాఖపట్నం 4వ ఏడీజె కోర్టు తీర్పు వెల్లడించినట్లు అనకాపల్లి జిల్లా ఎస్పీ కెవి.మురళీకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాంబిల్లి మండలం దార భోగాపురం గ్రామానికి చెందిన అప్పికొండ నాగధర్మలింగం మహేష్‌కి నాగమణికి 2006లో వివాహమైంది. 2 సంవత్సరాలు కాపురం సజావుగా సాగింది. 2008లో నాగమణి అన్నయ్యకు పెళ్లి జరిగిన సందర్భంగా అన్నకు వచ్చిన కట్నం నుంచి అదనపు కట్నం తెమ్మని మహేష్ నాగమణిని వేధించేవాడు. దీంతోపాటు పిల్లలు కలగలేదని, భార్య అనారోగ్యంతో ఉన్నదని మానసికంగా, శారీరకంగా వేధించేవాడు. ఈ నేపథ్యంలో 2009 జనవరి 1న నాగమణిపై కిరోసిన్ పోసి నిప్పు అంటించాడు. తీవ్రంగా కాలిన గాయాలతో ఉన్న నాగమణిని అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రి తీసుకెళ్లగా, అక్కడినుండి మెరుగైన వైద్యం నిమిత్తం విశాఖ కేజీహెచ్‌కి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి జనవరి 3న మృతి చెందింది. దీనిపై రాంబిల్లి పోలీస్ స్టేషన్‌లో 2009 జనవరి 1న కేసు నమోదైంది. నర్సీపట్నం సబ్ డివిజన్ ఎస్పీ డాక్టర్ నవీన్ గులాటి ఆధ్వర్యంలో దర్యాప్తు పూర్తి చేసి, నిందితుడిని అరెస్ట్ చేసి, న్యాయస్థానంలో అభియోగపత్రం దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో ముద్దాయి అప్పికొండ నాగధర్మలింగం మహేష్‌కి జీవిత ఖైదు విధించినట్లు జిల్లా ఎస్పీ మురళీకృష్ణ తెలిపారు.

మహా పడావ్‌ను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : ఈ నెల 27, 28 తేదీలలో విజయవాడలో జరిగే మహా పడావ్‌ను విజయవంతం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఐక్య వేదిక పిలుపునిచ్చింది. మహా పడావ్ కార్యక్రమం కరపత్రాలను శుక్రవారం స్థానిక కోడుగంటి గోవిందరావు శ్రామిక సదన్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ ఎ.బాలకృష్ణ, కో కన్వీనర్ బాలు గాడి, నాయకులు వై.ఎన్ భద్రం, ఐ.ఆర్ గంగాధర్, రెడ్డిపల్లి అప్పలరాజు, కోరుబిల్లి శంకర్రావు, సత్యనారాయణ తదితరులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు మన గొంతు వినిపించేలా జరిగే మహాపడావ్ కార్యక్రమాన్ని కార్మిక కర్షక, నిరుద్యోగ, అసంఘటిత రంగ వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

సాధారణ ఎన్నికలకు ముందస్తు చర్యలు

ప్రజాశక్తి- అనకాపల్లి : 2024 సాధారణ ఎన్నికలకు అవసరమైన అన్ని ముందస్తు చర్యలను తీసుకుంటున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తెలిపారు. రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా శుక్రవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీసు సూపరింటెండెంట్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాబోయే ఎన్నికలకు సంబంధించి సమగ్ర వివరాలు ముందస్తు ఏర్పాట్లపై సీఈసీ సమీక్షించారు. అనకాపల్లి జిల్లా నుండి కలెక్టర్, ఎస్పీ కెవి మురళీకృష్ణ పాల్గొన్నారు. జిల్లాలో ఉన్న నియోజకవర్గాలు, ఈవిఎంలు, స్ట్రాంగ్ రూములు, ఓటర్ల జాబితా తయారు, తనిఖీలు, పోలింగ్ అధికారులు, నియోజకవర్గ స్థాయి అధికారుల నియామకం, ఓటర్ల నమోదుకు ప్రచారం, ఇప్పటివరకు చేపట్టిన చర్యలు, సమస్యాత్మక ప్రాంతాలు, తలెత్తే సమస్యలపై తీసుకున్న చర్యలను గూర్చి జిల్లా కలెక్టర్ వివరించారు. ఎస్పీ మురళీకృష్ణ మాట్లాడుతూ ఎన్నికలకు చేయబోయే బందోబస్తు ఏర్పాట్లు, జిల్లాలో ఉన్న శాంతిభద్రతల పరిస్థితులు, దానిపై తీసుకున్న యాక్షన్ ప్లాన్ గూర్చి వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అడిషనల్ ఎస్పి విజయ భాస్కర్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

అక్రమాలకు పాల్పడ్డ జగన్‌కు శిక్ష తప్పదు

ప్రజాశక్తి-అనకాపల్లి : అక్రమాలకు పాల్పడి పలు కేసుల్లో నిందితుడిగా ఉన్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి శిక్ష తప్పదని టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ద నాగ జగదీశ్వరరావు అన్నారు. స్థానిక పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయంగా చంద్రబాబును ఎదుర్కోలేక ఎన్నికల సమీపిస్తున్న వేళ అక్రమ కేసులు పెట్టి నిర్బంధించాలని జగన్ రెడ్డి ప్రభుత్వం చూస్తుందన్నారు. చంద్రబాబుపై సుమారు 12 కేసులు పెట్టే ఆలోచన వైసిపి ప్రభుత్వానికి ఉన్నట్లు తెలుస్తోందన్నారు. ఎవరెన్ని కేసులు పెట్టినా చంద్రబాబుకు వస్తున్న ప్రజాధరణ ముందు ఏమి చేయలేరన్నారు. సమావేశంలో టిడిపి నాయకులు బోడి వెంకటరావు, సిద్ది రెడ్డి శ్రీనివాసరావు, కుప్పిలి జగన్, మల్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

కళ్లద్దాల పంపిణీ

ప్రజాశక్తి- మునగపాక రూరల్ : మండలంలోని తోటాడ గ్రామంలో శుక్రవారం ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం నిర్వహించి, ఇటీవల కంటి వెలుగు కార్యక్రమంలో ఆపరేషన్ చేయించుకున్న వారికి ఉచితంగా కళ్లద్దాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తోటాడ సర్పంచ్ దొడ్డి మంగవేణి భర్త కోటేశ్వరరావు మాట్లాడుతూ నేడు వైసిపి ప్రభుత్వంలో ఇంటి ముంగిటకే వైద్య సేవలు వచ్చాయన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి కాండ్రేగుల వెంకటలక్ష్మి, వైద్యాధికారిణి విమలగిరి ఆరోగ్య ఉపకేంద్రం సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

చెకుముకి సైన్స్ సంబరాలు పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఇఒ దేవరాయలు, జెవివి, యుటిఎఫ్ నాయకులు

'చెకుముకి'తో విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం

ప్రజాశక్తి-అచ్యుతాపురం : విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడంలో చెకుముకి సైన్స్ సంబరాలు ఎంతో దోహదం చేస్తాయని అచ్యుతాపురం మండల విద్యాశాఖ అధికారి దేవరాయలు అన్నారు. మండల వనరుల కేంద్ర ప్రాంగణంలో శుక్రవారం జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు మారిశెట్టి వెంకట అప్పారావు అధ్యక్షతన చెకుముకి సైన్సు సంబరాల గోడపత్రికను ఎంఇఒ దేవరాయలు, బొడ్డు రజనీదేవి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి జి.యస్.ప్రకాష్ మాట్లాడుతూ చెకుముకి సైన్స్ మాసపత్రిక పిల్లల్లో శాస్త్రీయ ఆలోచన, నిత్యజీవితంలో సైన్సు ఆచరణ, చదువు పట్ల ఆసక్తి పెంచుతున్నట్లు చెప్పారు. జెవివి కార్యదర్శి బొడ్డేటి రామకుమార్ మాట్లాడుతూ 8, 9 ,10 తరగతుల విద్యార్థులకు నవంబర్ 10న పాఠశాల స్థాయి, నవంబర్ 30న మండల స్థాయి, డిసెంబర్ 17న జిల్లాస్థాయి, జనవరి 27, 28 తేదీల్లో రాష్ట్ర స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బి.వెంకటేశ్వరరావు , మహిమారావు, మురళి, మద్దిల నానాజీ , పట్నాల నాగేశ్వరరావు, మూర్తి, సూర్యలక్ష్మి పాల్గొన్నారు.

టెన్త్ పరీక్ష ఫీజు చెల్లింపునకు తుది గడువు 10

ప్రజాశక్తి-అనకాపల్లి

2023-24 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పరీక్షకు హాజరయ్యే రెగ్యులర్, ప్రైవేటు విద్యార్థులు ఈ నెల 10వ తేదీ లోపు పరీక్ష ఫీజు చెల్లించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం వెంకట లక్ష్మమ్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రూ.50 అపరాధ రుసుముతో ఈనెల 16 వరకు, రూ.200 అపరాధ రుసుముతో ఈనెల 22 వరకు, రూ.500 అపరాధ రుసుముతో ఈనెల 30వ తేదీలోగా చెల్లించవచ్చని పేర్కొన్నారు. పరీక్ష ఫీజులను సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ద్వారా చెల్లించాలని సూచించారు. నామినల్ రోల్స్ ఆన్లైన్లో ఈ నెల 10వ తేదీలోగా సమర్పించాలన్నారు. ప్రధానోపాధ్యాయులు www.bse.ap.gov.in వెబ్సైట్ ద్వారా చలానా చెల్లించాలన్నారు. రెగ్యులర్ విద్యార్థులు అన్ని సబ్జెక్టులకు కలిపి రూ.125, ఒకేషనల్ విద్యార్థులు అదనంగా రూ.60, అండర్ ఏజ్ విద్యార్థులు రూ.300 చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. మైగ్రేషన్ సర్టిఫికెట్ కోసం రూ.80 చెల్లించాలన్నారు. ఎస్ఎస్సి -2023 ఫెయిల్ అయిన విద్యార్థులు ఒకటి నుంచి మూడు సబ్జెక్టులకు రూ.110, నాలుగు నుంచి ఆరు సబ్జెక్టులు తప్పిన విద్యార్థులు రూ.125 చెల్లించాలని సూచించారు.

సిఎస్‌సి అకాడమీతో డైట్ అవగాహన

ప్రజాశక్తి-అనకాపల్లి : స్థానిక దాడి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల భారత ప్రభుత్వ సంస్థ సిఎస్‌సి అకాడమీ (మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ)తో అవగాహనా ఒప్పందం చేసుకుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ వైకుంఠరావు వెల్లడించారు. ఈ మేరకు కళాశాల ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ఒప్పందంపై సిఎస్‌సి అకాడమీ ప్రతినిధులు సంతకం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.వైకుంఠరావు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు నూతన సాంకేతికత అందిపుచ్చుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చన్నారు. కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ ప్రతిఒక్క విద్యార్థి ఈ అవకాశమును సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఎస్‌సి అకాడమీ ప్రతినిధులు వై.రామ్మోహనరావు, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

డ్వాక్రా రుణాల్లో అవినీతిపై పోరాటానికి సిద్ధం కావాలి

ఐద్వా జిల్లా కార్యదర్శి వరలక్ష్మి

ప్రజాశక్తి- అనకాపల్లి

మండలంలో సత్యనారాయణపురం పంచాయతీ పరిధిలో జరిగిన డ్వాక్రా రుణాల కుంభకోణంలో అక్రమార్కులకు కొమ్ముకాస్తున్న అధికారుల నిర్లక్ష్యానికి నిరసనగా డ్వాక్రా మహిళలు పోరాటానికి సిద్ధం కావాలని ఐద్వా జిల్లా కార్యదర్శి డి.వరలక్ష్మి పిలుపునిచ్చారు. సత్యనారాయణపురంలో శుక్రవారం జరిగిన డ్వాక్రా మహిళల సమావేశంలో భవిష్యత్తులో ఈ సమస్యపై ఏవిధమైన పోరాటాలు నిర్వహించాలో నిర్ణయించుకున్నారు. ఈసందర్భంగా వరలక్ష్మి మాట్లాడుతూ 2 కోట్లు రూపాయలకు పైగా

మాట్లాడుతున్న ఐద్వా జిల్లా కార్యదర్శి డి.వరలక్ష్మి

స్వాహా జరిగిన ఈ స్కాంలో బ్యాంకు అధికారులతో పాటు, వెలుగు అధికారుల పాత్ర ఉందన్నారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేయాలన్నారు. రెండు రోజులు డిఆర్డిఎ, ఎన్ఓబి సబ్ కలెక్టర్ చేసిన విచారణ రిపోర్ట్‌ను బయట పెట్టి, బాధితులకు న్యాయం చేయాలని, లేదంటే కలెక్టర్ కార్యాలయం వద్ద నిరవధిక ఆందోళన చేస్తామని హెచ్చరించారు. విచారణ సందర్భంగా సమస్యలు తెలుపుతున్న మహిళల్ని అరెస్టు చేయాలని డిఆర్‌డిఎ పీడీ పోలీస్ వారిని ఆదేశించడం పలు అనుమానాలకు తావిస్తోందని పేర్కొన్నారు. ఈ కేసుపై సిబిసిఐడితో విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాధిత మహిళలు బోడి ఝాన్సీ, పుర్రె కనక, బొబ్బిలి సత్యవతి, బొబ్బిలి గాయిత్రి, సుందరి, బోడి నూకరత్నం, కుమారి, నాగులాపల్లి లక్ష్మి, నందిక నాగమణి, ఉపమాక లక్ష్మి, నందిక విజయ, ఆకుల దేవ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు సాయి ఎంపిక

ప్రజాశక్తి-దేవరాపల్లి : ఈ నెల 9 నుంచి 11వ తేదీ వరకు చిత్తూరు జిల్లాలో జరగనున్న రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు మండలంలోని తెనుగుపూడి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల 9వ తరగతి విద్యార్థి పి.సాయికుమార్ ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ కెవిఎల్ నరసింహారావు శుక్రవారం తెలిపారు. గత నెలలో లంకెలపాలెంలో జరిగిన జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ పోటీల్లో అండర్ 14 విభాగంలో పాల్గొన్న సాయికుమార్ అత్యంత ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. సాయికి తర్ఫీదు ఇచ్చిన వ్యాయామం ఉపాధ్యాయులు జి. తరుణేశ్వరరావు, ఎస్.నాగేశ్వరరావులను ప్రిన్సిపాల్ నరసింగరావు, వైస్ ప్రిన్సిపాల్ సిహెచ్.రవీంద్రనాథ్, జిల్లా కోఆర్డినేటర్ ఎస్. రూపవతి, పాఠశాల కమిటీ చైర్మన్ ఉల్లి శ్రీను అభినందించారు.

జాతీయస్థాయి పోటీలకు 'సంస్కృతి' విద్యార్థులు

ప్రజాశక్తి- పరవాడ : ఉత్తరఖండ్ రాష్ట్రం డెహ్రాడూన్‌లో ఈ నెల 5 నుండి 10వ తేది వరకు జరుగు జాతీయ స్థాయి ఆర్చరీ పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు పాల్గొంటున్నారని స్థానిక సంస్కృతి గ్లోబల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎస్.సీతలక్ష్మి తెలిపారు. గత నెల 14 నుండి 17 వరకు తమిళనాడు రాష్ట్రంలో సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో జరిగిన సౌత్ జోన్ ఆర్చరీ పోటీలలో పాల్గొన్న తమ పాఠశాల విద్యార్థులు సాహిత్ కృష్ణంరాజు, వి.సాకేత్ రామ్, కుందన్ కుమార్‌లు రికర్వ్ టీమ్ ఈవెంట్ విభాగంలో బంగారు పతకం సాధించినట్లు చెప్పారు. జాతీయ స్థాయి ఆర్చరీ పోటీల్లో కూడా రాణించాలని ఆమె ఆకాంక్షించారు. క్రీడాకారులలో ప్రతిభ మెరుగులు దిద్దిన కోచ్ లుహోరామ్ సింగ్, గోవింద్, స్పోర్ట్స్ డైరెక్టర్ జి.మధుబాబును పాఠశాల సీఈఓ కె.నిశంత్ అభినందించారు.

రైతులకు సకాలంలో విద్యుత్ అందించాలి

ప్రజాశక్తి-వడ్డాది : రైతులకు సకాలంలో ఉచిత విద్యుత్ అందించి వారిని ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ చోడవరం నియోజకవర్గ ఇన్చార్జ్ బత్తుల తాతయ్యబాబు డిమాండ్ చేశారు. బుచ్చయ్యపేట మండలం వడ్డాది విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద విద్యుత్ శాఖ ఏడికి శుక్రవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా తాతయ్యబాబు మాట్లాడుతూ వ్యవసాయ విద్యుత్ బోర్లుకు అనధికార కరెంటు కోతలు వలన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారన్నారు. వారం రోజులుగా వివిధ సమయాల్లో 4 గంటల నుంచి 5 గంటలు మాత్రమే విద్యుత్ సరఫరా చేస్తున్నారని, దీంతో వర్షాలు లేక పంట ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సయ్యపురెడ్డి శ్రీనివాసరావు, సిరిగిరిశెట్టి శ్రీరామ్మూర్తి, సాయం శేషు, గొన్నాబత్తుల శ్రీనివాసరావు, దొండా గిరిబాబు, అక్కిరెడ్డి కనకరాజు, కోరుకొండ గురుమూర్తి, సింగంపల్లి రమేష్, వెంకటరమణ, లక్ష్మణ కుమార్ పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలని ఆందోళన

ప్రజాశక్తి- మునగపాక రూరల్ : మండలంలోని ఉమ్మలాడ గ్రామంలో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షుడు ముల్లేటి ఆనంద్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆ గ్రామ సచివాలయ ఎదుట ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ గ్రామంలో పారిశుధ్య లోపం, పైపులైన్ లీకేజీలు, వీధిలైట్లు వెలగకపోవడం వంటి సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మురుగు కాలువలు పూడికపోవడంతో మంచినీటి పైపులు లీకేజీల ద్వారా మురుగునీరు చేరి మంచినీరుకు బదులుగా రంగు మారిన నీరు కుళాయిల ద్వారా వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జనసేన నాయకులు పల్లి నరసింహారావు, ముల్లేటి పవన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు బాల్య వివాహాల నిర్మూలన - బాలలకు అందుబాటులో న్యాయం అనే అంశంపై శుక్రవారం అవగాహన కల్పించారు. జిల్లా సీడ్ ఆర్గనైజేషన్ కోఆర్డినేటర్ ఉషారాణి, స్థానిక సచివాలయం మహిళా సంరక్షణ కార్యదర్శి ఎం.సంధ్యారాణి మాట్లాడుతూ విద్యార్థులు ఈవ్ టీజింగ్ జోలికి పోకుండా ఉన్నత చదువులు చదవాలన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

సంతతోటలో పొలంబడి

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండల కేంద్రమైన దేవరాపల్లి సంతతోట గ్రామంలో శుక్రవారం వ్యవసాయశాఖ అధికారులు పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. కొండెంపూడి శాస్త్రవేత్త డాక్టర్ రాజకుమార్, మండల వ్యవసాయాధికారి ఎల్వై కాంతమ్మ వరి దుబ్బులను, ఆకులను క్షుణ్ణంగా పరిశీలించారు. వరి ఆకుల మీద పాచి తెగులు (పాము పొడ తెగులు), ఆకు మడత అక్కడక్కడ దోమపోటు (వరి దుబ్బుల మొదల్లో) గుర్తించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్ కిరణ్ కుమార్, భాగ్యలక్ష్మి, పాల్గొన్నారు.

డస్ట్ అలవెన్స్ ఒప్పందం అమలు చేయాలని నిరసన

నినాదాలు చేస్తున్న కార్మికులు

ప్రజాశక్తి - పరవాడ : పరవాడ సింహాద్రి ఎన్‌టిపిసిలో డస్ట్ అలవెన్స్ అగ్రిమెంట్ చేసి మూడు నెలలు కావస్తున్న అమలు చేయకపోవడం దుర్మార్గమని, వెంటనే ఈ నెల జీతాలతో అలవెన్స్ ఇవ్వాలని ఎన్‌టిపిసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఎన్‌టిపిసి మెయిన్ గేట్ వద్ద శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి గనిశెట్టి. సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్‌టిపిసి యాజమాన్యం రెండు సంవత్సరాల తర్వాత అగ్రిమెంట్ చేసి, దానిని మూడు నెలలు కావస్తున్న అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం దుర్మార్గమన్నారు. దీనికి యూనియన్లు ఎందుకు మౌనం వహిస్తున్నాయని ప్రశ్నించారు. ఎన్‌టిపిసిలో కార్మికులను యాజమాన్యం చులకనగా చూడడం దారుణమన్నారు. ఎన్‌టిపిసి లోగోతో కూడిన ఐడి కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వైద్య పరీక్షలు పేరుతో కార్మికులను విధుల నుండి తొలగించడం దుర్మార్గమన్నారు. భద్రతా ప్రమాణాలపై ఆడిట్ నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పి గోవిందరాజు, ఎం సత్యనారాయణ, రాంబాబు, శ్రీను, సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

పలు చోట్ల 'భవిష్యత్‌కు గ్యారెంటీ'

ప్రజాశక్తి-దేవరాపల్లి

మండలంలోని రైవాడ పంచాయతీ శివారు కొల్లివానిపాలెం గ్రామంలో శుక్రవారం టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా నానాజీ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ -భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో పాల్గొన్న టిడిపి మాడుగుల నియోజకవర్గ ఇన్చార్జ్ పివిజి కుమార్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభంజనంలో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం కొట్టుకుపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శరభాన సూర్యనారాయణ, జూరెడ్డి రాము, బోజంకి అప్పలనాయుడు, కొల్లి సూర్యనారాయణ, ద్వారపురెడ్డి దేవుళ్ళు, జంకల నరసింహమూర్తి, చెల్లుబోయిన కృష్ణ, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

గొలుగొండ : చీడిగుమ్మల పంచాయితీ ఎరకంపేట గ్రామంలో శుక్రవారం భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు సతీమణి పద్మావతి, కౌన్సిలర్ దనిమిరెడ్డి మధులు గ్రామంలో పర్యటించి మినీ మేనిఫెస్టో గురించి వివరించారు. ఈ కార్యక్రమలో టిడిపి నాయకులు కామిరెడ్డి గోవింద, భీమిరెడ్డి సత్యనారాయణ, భీమిరెడ్డి రాంబాబు, బూత్ కన్వీనర్ భీమిరెడ్డి కృష్ణ, వియ్యపు అప్పలనాయుడు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

ఎంవిపి కాలనీ : జివిఎంసి 17వ వార్డు పరిధి ఆదర్శనగర్‌లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి చోడే వెంకటపట్టాభి రామ్ ఆధ్వర్యాన భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు హాజరై ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు అధికారంలోకి వచ్చాక ఇవ్వబోయే పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో నెక్కంటి సత్తిబాబు, కాళ్ళ శంకర్, గోపమ్మ, రాములమ్మ, జీవిత, లక్ష్మి, పూసపాటి రాజు, ఈశ్వరి, నరేంద్ర, దేముడుబాబు పాల్గొన్నారు.

మాధవధార : 51వ వార్డు తెలుగుదేశం పార్టీనేత సనపల కీర్తి ఆధ్వర్యంలో వార్డు పరిధిలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం 'బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ' కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి టిడిపి మేనిఫెస్టోలోని పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు జయరాజు, పేడాడ మధుసూదన్‌రావు, సనపల కీర్తి, గురుబల్లి షణ్ముఖరావు, బొడ్డేపల్లి లలిత, ధవళకుమారి, పేడాడ లలిత కుమారి, మూల అప్పారావు పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతు నొక్కితే పతనం తప్పదు

ప్రజాశక్తి-దేవరాపల్లి

ప్రశ్నించే గొంతు నొక్కితే పతనం తప్పదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి.వెంకన్న, మండల కార్యదర్శి బిటి దొర హెచ్చరించారు. మంత్రులు బస్సు యాత్ర సందర్భంగా తమను ఎందుకు అరెస్టు చేశారని ప్రశ్నించారు. శుక్రవారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కారం చేయలేని వైసిపి ప్రభుత్వం సామాజిక సాధికార యాత్ర పేరుతో రాజకీయ ప్రచారం చేసుకుంటుందని తెలిపారు. తన సొంత పనిమీద వాలాబు వెళ్లగా... మాడుగుల నియోజకవర్గంలో గురువారం మంత్రులు నిర్వహించిన బస్సు యాత్ర సందర్భంగా ఎస్.రాయవరం పోలీసులు వచ్చి తనను అరెస్టు చేసి, మధ్యాహ్నం వరకు కారులో తిప్పి చోడవరం పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లారని, కనీసం సెల్ ఫోన్ కూడా ఇవ్వలేదని వెంకన్న తెలిపారు. కె.కోటపాడు మండలంలో సిపిఎం నాయకులు గండి నాయనబాబు, ఎర్రా దేముడును అరెస్టు చేసి సబ్బవరం తరలించారని, తాము ఏమి తప్పు చేశామని ఇటువంటి ఘాతుకానికి పూనుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో కరువు విలయతాండవం చేస్తుంటే కనీసం ఒక్క మండలాన్ని కూడా కరువు ప్రాంతంగా ప్రకటించలేకపోయిన ఈ మంత్రులు బస్సు యాత్ర ద్వారా ప్రజలకు ఏమి చేస్తారని ప్రశ్నించారు. తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే అరెస్టులకు పూనుకున్నారని, ఇదే పరిస్థితి కొనసాగితే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

జూడో పోటీల్లో ఉషోదయ విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి-చోడవరం : రాష్ట్రస్థాయి జూడో పోటీల్లో చోడవరం ఉషోదయ కళాశాల ఇంటర్ విద్యార్థి సిహెచ్ మౌనిక ప్రతిభ కనబర్చి మూడో స్థానం దక్కించుకున్నారు. ఇటీవల అనంతపురంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో కాంస్య పతకం గెలవడం తమ కాలేజీకి గర్వకారణమని ఉషోదయ విద్యాసంస్థల చైర్మన్ జె.రమణజీ విద్యార్థినిని అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థిని మౌనికను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీన్ వెంకట వాసు, ప్రిన్సిపల్ వివిఆప్పారావు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ షూటింగ్ బాల్ పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి-సబ్బవరం : మహారాష్ట్రలో ఈ నెల 14 నుండి 17 వరకూ జరగబోయే సీనియర్ లెవెల్ నేషనల్ షూటింగ్ బాల్ క్రీడలకు స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థి కె వరభాస్కర నాయుడు (10వ తరగతి) ఎంపికయినట్లు కళాశాల ప్రిన్సిపల్ కె.విజయకుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్ట్ 8, 9 తేదీలలో నెల్లూరు కావలిలో జరిగిన స్టేట్ లెవెల్ షూటింగ్ బాల్ క్రీడలో వర భాస్కర నాయుడు ప్రతిభ కనబరిచి నేషనల్ లెవెల్‌కు ఎంపికైనట్లు చెప్పారు. వర భాస్కర నాయుడును జిల్లా సమన్వయధికారి ఎస్. రూపవతి, ప్రిన్సిపల్ విజయకుమార్, పిఈటి వి.సూర్యనారాయణ, పిడి ప్రసాద్‌ను అభినందించారు.

ఫార్మా పరిశ్రమలను తరలించాలి

ప్రజాశక్తి - పరవాడ : మండలంలోని ఫార్మాసిటీ మందుల ఉత్పత్తి పరిశ్రమల అన్నింటినీ జన సంచారం లేని ప్రాంతానికి తరలించాలని, లేదా చుట్టూ ఆరు కిలోమీటర్లు పరిధిలోగల నివాస ప్రజలందరినీ సురక్షిత ప్రాంతాలకు తరలించాలని పరవాడ తహశీల్దారుకు శుక్రవారం వైసిపి మాజీ మండలాధ్యక్షులు బొద్దపు చిన్నారావు వినతిపత్రం సమర్పించారు. ఫార్మాసిటీ మందుల ఉత్పత్తి పరిశ్రమలు తీవ్ర జల, వాయువు, ఘన వ్యర్థ కాలుష్యం వెదజల్లుతున్నాయని, దీంతో పరిశ్రమలకు చుట్టూ 6 కిలోమీటర్లకు పైగా 20 గ్రామాల్లో నివసిస్తున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా జనావాసాలు, వ్యవసాయ భూములు, జల వనరులకు నష్టం కలిగిస్తున్న ఈ ఫార్మా మందుల ఉత్పత్తి పరిశ్రమల నిర్మాణానికి మంజూరైన అనుమతులను పునఃసమీక్షించి, దూరంగా తరలించాలని కోరారు.

పారిశుధ్యం, ప్రజారోగ్యంపై కళా జాతాలు

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట : జిల్లా పంచాయతీ అధికారి ఆర్.శిరీషారాణి ఉత్తర్వులు మేరకు మండలంలోని 22 గ్రామ సచివాలయాల పరిధిలో కళాజాతాల ప్రదర్శన నిర్వహించనున్నట్లు స్థానిక ఎంపీడీవో సువర్ణరాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరుకు చెందిన మిరియాల శివప్రసాద్ కళాజాత బృంద సభ్యులచే అన్ని గ్రామాల్లో ప్రజారోగ్యం, తడి చెత్త- పొడి చెత్త వినియోగం, పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ వాడకం నిషేధం, పారిశుద్ధం, మొక్కల పెంపకం, తాగునీరు వంటి అంశాలపై కళాజాత ప్రదర్శన ద్వారా ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి గ్రామంలోని దండోరా వేయించి ఈ కళాజాత ప్రదర్శనలో, ప్రజా ప్రతినిధులు, జయప్రదం చేయాలని కోరారు.

టిడిపి కార్యక్రమాలను ప్రచారం చేయాలి

ప్రజాశక్తి-అచ్యుతాపురం : టిడిపి చేపట్టే పలు కార్యక్రమాలను గ్రామాలలో ఇంటింటికి ప్రచారం చేయాలని ఆ పార్టీ ఎలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. అచ్యుతాపురంలో శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఐటీడీపీ ఇన్చార్జిలతో ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కోరుకొండ ప్రసాద్, పతివాడ చిన్నయ్య నాయుడు, రాజాన వెంకు నాయుడు, చోడపల్లి మంగరాజు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాల తనిఖీ

ప్రజాశక్తి-నక్కపల్లి:మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 6,9 తరగతి విద్యార్థుల విద్యా స్థాయిని తెలుసుకోవడం కోసం శుక్రవారం ఎస్ఈఏఎస్ టెస్ట్ నిర్వహించారు. ఈ మేరకు నక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల, గురుకులంలో జరుగుతున్న పరీక్షా కేంద్రాలను డీఈవో వెంకట లక్ష్మమ్మ తనిఖీ చేశారు.వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ నరేష్, హెచ్ఎం లలితా రాణి, ప్రిన్సిపల్ కె ఎస్ ఆర్ కుమారి పాల్గొన్నారు.

ఎంపిడిఒ విచారణ

ప్రజాశక్తి-గొలుగొండ:లింగంపేట గ్రామ సచివాలయంకు తాళాలు వేయకపోవడంపై ఎంపిడిఒ డేవిడ్‌రాజు శుక్రవారం విచారణ చేపట్టారు. గురువారం సాయంత్రం సచివాల యానికి తాళం వేయకుండా వదిలేయడంపై సిబ్బంది నిర్లక్ష్యం అంటూ వాట్సాప్ లో వచ్చిన వీడియోలపై విచారణ చేపట్టారు. గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న సిబ్బంది ఇంత నిర్లక్ష్యం వహించడం తగదని హెచ్చరించారు. నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామన్నారు.

విద్యార్థులకు సామర్థ్య పరీక్షలు

ప్రజాశక్తి -కొత్తకోట:రావికమతం మండలం కొత్తకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సామర్థ్య సర్వే పరీక్షను శుక్రవారం నిర్వహించారు.స్టేట్ ఎడ్యుకేషన్ అచీవ్మెంట్ సర్వే 2023 ఈ పరీక్ష దేశవ్యాప్తంగా శుక్రవారం జరిగింది. 3,6, 9వ తరగతి విద్యార్థులకు ఓఎంఆర్ షీట్ ద్వారా ఎగ్జామ్ నిర్వహించారు. బోధన అభ్యాసంలో లోపాలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవడానికి ఈ పరీక్ష తోడ్పడుతుందని ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు పేర్కొన్నారు.

ఘనంగా గౌరీ పౌర్ణమి ఉత్సవం

ప్రజాశక్తి-రోలుగుంట:రోలుగుంట గ్రామంలో గురువారం రాత్రి భారీ బందోబస్తు నడుమ గౌరిపౌర్ణమి ఉత్సవం ఘనంగా జరిగింది. ఈ ఏడాది వైసిపి వర్గీయులైన పోతల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గౌరీపౌర్ణమి ఉత్సవం జరిగింది. ఈ ఉత్సవంకు ఇద్దరు సిఐలు, మరో ఇద్దరు ఎస్సైలు బందోబస్తుతో ఉత్సవాన్ని నిర్వహించారు. మందుగుండు సామగ్రిని కాల్చారు.

వరి పొలాల పరిశీలన

ప్రజాశక్తి-రోలుగుంట:మండలంలోని కొవ్వూరు గ్రామంలో సర్పంచ్ యర్రంశెట్టి కాంతమ్మ రైతు భరోసా కేంద్రం వ్యవసాయ అసిస్టెంట్ నాయుడు తో కలిసి వరి పొలాలను పరిశీలించారు. వర్షాభావ పరిస్థితుల వల్ల వరి పొలాలకు నీటి ఎద్దడి కారణంగా తెల్ల నల్లి, దోమకాటు తెగుళ్లు వస్తున్నాయన్నారు. వీటి నివారణకు తగిన సూచనలు సలహాలు చేసి మందులు తెలియజేసి తెగుళ్ల భారి నుండి కాపాడాలని కోరారు.

పరిశీలిస్తున్న సర్పంచ్

కార్యకర్తలకు విలువేదీ?

ఎమ్మెల్యే బాబూరావు ముందు ఆవేదన

ప్రజాశక్తి-కోటవురట్ల:మండలంలో శుక్రవారం నిర్వహించిన జగనన్న నువ్వే మా నమ్మకం కార్యక్రమంలో పలువురు సీనియర్ కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేశారు. మండల వైసీపీ అధ్యక్షులు కిల్లాడ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక ఎమ్మెల్యే గొల్ల బాబురావును సభా వేదిక వద్ద పాయకరావుపేట నియోజకవర్గం పరిశీలకులు తిప్పల గురుమూర్తి రెడ్డి సమక్షంలోనే పలువురు వైసిపి కార్యకర్తలు తమకు చేసిన న్యాయం ఏంటి, కార్యకర్తలకు ఇచ్చే విలువ ఏంటి అంటూ నిలదీశారు. కనీసం వాలంటీర్లకు ఇచ్చే గౌరవం కూడా ఇవ్వకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమానికి వాలంటీర్లు వస్తే సరిపోతుందా కార్యకర్తలు రానవసరం లేదా అని నిలదీశారు. మండలంలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నా పట్టించుకోలేదని, కేవలం కమీషన్ల కోసం ఒకరిద్దరు నాయకులకు విలువనిచ్చి మిగతా కార్యకర్తలను పట్టించుకోకపోవడం ఏమిటని నిలదీశారు.

అనంతరం ప్రారంభించిన జగన్ నువ్వే మా నమ్మకం కార్యక్రమంలో ఎమ్మెల్యే గొల్ల బాబురావు మాట్లాడుతూ, ఈనెలలో 9న జరగనున్న సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయాలని కోరారు. కుటుంబంలో ఎన్నో కలహాలు గొడవలు ఉంటాయని, అందరూ కలిసికట్టుగా రానున్న ఎన్నికల్లో పని చేయాలని కోరారు. మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణరాజు మాట్లాడుతూ, ఎన్నికలు సమీపిస్తున్న వేళ అందరూ ఐకమత్యంగా ఉండి ఎన్నికల్లో విజయం సాధించాలన్నారు. పాయకరావుపేట పరిశీలకులు తిప్పల గురుమూర్తి రెడ్డి మాట్లాడుతూ, అందరూ ఐకమత్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దత్తుడు రాజు, బీసీ సెల్ అధ్యక్షులు పైల రమేష్, వైసిపి నాయకులు సిద్ధ బత్తుల సత్యనారాయణ, జిల్లా సమన్వయ కమిటీ సభ్యులు కుమార్ రాజా, వైసిపి నాయకులు కిషోర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఏ బాబూరావు

టిడిపి నేతల నిరసనలు

ఎండిన వరి తో నిరసన చేపడుతున్న నేతలు

ప్రజాశక్తి-నక్కపల్లి:నక్కపల్లి ని కరువు మండలంగా ప్రకటించాలని తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ డిమాండ్ చేశారు .మండలంలోని వేంపాడు లో శుక్రవారం టిడిపి నాయకులు, రైతులతో కలిసి వరి పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ, మండలంలోని 5250 సాధారణ విస్తీర్ణం గాను, 1200 ఎకరాల్లో మాత్రమే రైతులు వరి నాట్లు వేయడం జరిగిందన్నారు. వర్షపాతం లోటు కారణంగా పూర్తిస్థాయిలో నాట్లు పడలేదన్నారు.ప్రభుత్వం స్పందించి రైతులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ పురం ఎంపీటీసీ సభ్యులు కనకారావు, పార్టీ నాయకులు గింజాల లక్ష్మణరావు ,వైబోయిన రమణ తదితరులు పాల్గొన్నారు.

నక్కపల్లి :మండలంలోని వేంపాడు విద్యుత్తు సబ్ స్టేషన్ లో కొత్త ట్రాన్స్ ఫార్మర్‌ను ఏర్పాటు చేయాలని తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం పార్టీ శ్రేణులతో కలిసి సబ్ స్టేషన్ వద్ద ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ, వేంపాడు సబ్ స్టేషన్ లో ట్రాన్స్ ఫార్మర్ పూర్తిస్థాయిలో పని చేయకపోవడంతో అనేక గ్రామాలకు విద్యుత్తు అంతరాయం ఏర్పడుతుందన్నారు.అనేకసార్లు సమస్యను అధికారుల దష్టికి తీసుకు వెళ్లినప్పటికీ నేటి వరకు సమస్య పరిష్కారం కాలేదన్నారు. వెంటనే కొత్త ట్రాన్స్ ఫార్మ్ ఏర్పాటు చేసి నిరంతరం విద్యుత్ సరఫరా అయ్యే విధంగా చూడాలన్నారు. రైతులకు 9 గంటల పాటు విద్యుత్తు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు కనకారావు, పార్టీ నాయకులు గింజాల లక్ష్మణరావు, వైబోయిన రమణ, అయినం పూడి అప్పలరాజు, పల్లా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సాగునీటికి రైతుల పాట్లు

ప్రజాశక్తి -యస్ రాయవరం:తీవ్ర వర్షాబావంతో వరి పంటకు నీటికోసం రైతాంగం పాట్లు పడుతున్నారు. శుక్రవారం మండలంలోని వాకపాడు, కర్రివానిపాలెం, వెంకటాపురం తదితర గ్రామాల నుండి రైతులు ధర్మవరం వద్ద నున్న ఏటి ఆనకట్ట వద్దకు తరలి వచ్చారు. ఏటి నుండి వస్తున్న చిన్నపాటి ఊట నీటిని తమ ప్రాంతాలకు వచ్చే కాలువకు మళ్ళించేందుకు ఏటికి అడ్డుగా ఇసుక బస్తాలతో తాత్కాలికంగా గట్టు నిర్మించారు. ఏటి మధ్యలో కాలువలు తీసి నీటిని మళ్ళించారు. సుమారు ఎనిమిది గ్రామాలలో పదిహేను వేల ఎకరాలకు నీరు అందక రైతాంగం తీవ్ర ఇక్కట్లు పడుతున్నట్లు వాకపాడు గ్రామ నాయకుడు పిట్ల నాయుడు తెలిపారు. ఆయన నేతృత్వంలో సుమారు ఇరవై మంది రైతులు ఈ పనుల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం గ్రామ నాయకుడు పినపాత్రుని సూర్యనారాయణ, గంపా వెంకటసూరి, గంపా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

గట్టు వద్ద ఇసుక బస్తాలు వేస్తున్న రైతులు

నేడు, రేపు ఓటర్ల ప్రత్యేక శిబిరాలు

ప్రజాశక్తి-కోటవురట్ల:మండల వ్యాప్తంగా ఈనెల 4 5, తేదీల్లో ఓటర్ల ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు తహసిల్దారు జానకమ్మ తెలిపారు. పోలింగ్ బూత్ కేంద్రాల వద్ద ఎవరైనా చేర్పులు, సవరణలు, మార్పులు ఉంటే బూత్ లెవెల్ సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు.

కొత్తకోట:రావికమతం మండలంలో ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమం శని, ఆదివారాలలో నిర్వహిస్తున్నామని తహసిల్దార్ మహేశ్వరరావు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముసాయిదా ఓటర్ల జాబితా మండలంలో అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద రెండు రోజులు కూడా అందుబాటులో ఉంచుతామన్నారు. ప్రతి ఓటరు సంబంధిత ముసాయిదాలో ఓటు ఉన్నది లేనిది తనిఖీ చేసుకోవచ్చన్నారు. సవరణలు చేర్పులు మార్పులుకు కూడా రెండు రోజులు దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు.

అనకాపల్లి : ఈ నెల 4, 5 తేదీల్లో బూత్ స్థాయిలో ప్రత్యేక క్యాంపెయిన్ దినాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తెలిపారు. ఈ రెండు రోజులు ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు బూత్‌లో అధికారులు అందుబాటులో ఉంటారని, అర్హత గల ఓటర్లు వారి పేరు ఓటర్ల జాబితాలో ఉన్నది లేనిది తెలుసుకోవచ్చని, అవసరమైతే ఫారం 6, 7, 8, ద్వారా ఓటు కొరకు లేదా మార్పు కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

బుచ్చయ్యపేట : 4, 5తేదీల్లో ఓటర్ నమోదు ప్రత్యేక క్యాంపును ఉపయోగించుకోవాలని ఇన్ చార్జి తహసీల్దార్ అరుణ్ చంద్ర కోరారు. విలేకరులతో ఆయన మాట్లాడుతూ, 18సంవత్సరాలు నిండిన వారు ఓటర్ గా నమోదు చేసుకోవాలని, చేర్పులు, మార్పులు చేసుకోవ చ్చునన్నారు ఫారం 7ద్వారా ఓటు తొలిగింపు లు చేసుకోవచ్చునన్నారు.

బుచ్చయ్యపేటలో మాట్లాడుతున్న తహసిల్దార్ అరుణ చంద్ర

8న బంద్‌ను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్: విశాఖ ఉక్కు పరిరక్షణ, కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 8న చేపట్టే బంద్‌ను జయప్రదం చేయాలని స్థానిక ఎన్టీఆర్ మినీ స్టేడియం గాంధీ విగ్రహం వద్ద శుక్రవారం పోస్టర్ను విద్యార్థి సంఘాల నేతలు ఆవిష్కరించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జి గీతాకృష్ణ మాట్లాడుతూ, వేలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్‌ను ప్రభుత్వ రంగంలో కొనసాగించాలన్నారు ఈ బందుకు విద్యార్థులు, యువకులు, ప్రజలంతా కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు విగ్నేష్, సాయి, ఏఐఎస్ఎఫ్ జిల్లా సెక్రెటరీ ఫణీంద్ర కుమార్, ఐవైఎఫ్ జిల్లా ప్రెసిడెంట్ రాజు , రాధాకృష్ణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఏ గణేష్

ఓటర్ల సవరణపై సమీక్ష

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్: నియోజవర్గంలో ఓటర్ల సవరణ, కొత్తగా ఓటు నమోదు చేసుకునేందుకు గాను అవగాహన కార్యక్రమం ఎంఎల్ఏ పెట్ల ఉమాశంకర్ గణేష్ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ పోలింగ్ బూత్ కన్వీనర్లు, మున్సిపాలిటీ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమా శంకర్ గణేష్ మాట్లాడుతూ, ముసాయిదా ఓటర్ లిస్ట్ ప్రకారం ఓటరు లిస్టులో మార్పులు చేర్పుల పై ప్రత్యేక దృష్టి సారించాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని దిశా నిర్దేశం చేశారు. మున్సిపాలిటీలో ఐదు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలని ప్రతి పోలింగ్ బూత్ కన్వీనర్లతో ప్రత్యక్షంగా మాట్లాడటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, పట్టణ పార్టీ అధ్యక్షులు శివ, మున్సిపాలిటీ కన్వీనర్ తమరాన శ్రీను, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పరిశీలిస్తున్న సచివాలయ కన్వీనర్

చెత్తా చెదారం తొలగింపు

ప్రజాశక్తి -రావికమతం:గ్రామంలో పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడమే ధ్యేయమని సర్పంచు దాసరి సూర్య కుమారి, సచివాలయ కన్వీనర్ దాసరి వరహాలు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం గ్రామ వీధి రోడ్లలో పేరుకు పోయిన మట్టి, చెత్తాచెదారాన్ని తొలగించారు.గ్రామం పరిశుభ్రంగా ఉన్నప్పుడే గ్రామంలో ప్రజలు ఏ ఒక్కరు అనారోగ్యం బారిన పడకుండా ఆరోగ్య వంతులుగా ఉంటారన్నారు. తాగునీరు, వీధి దీపాలు, మొక్కలు నాటడంపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దింపాలి

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్:ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ పిలుపునిచ్చారు.స్థానిక బ్యాంక్ కాలనీ వద్ద నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ,నర్సీపట్నం, పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గం నుండి పోటీ చేయడానికి సమితి సమావేశంలో ఆమోదించామన్నారు. ఇందులో భాగంగానే ఇప్పటినుంచే ఈ రెండు నియోజకవర్గాల్లో సిపిఐ అనుబంధ సంఘాల కార్యక్రమాలు విస్తృతం చేయాలన్నారు . ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు జి.గురుబాబు, జిల్లా సమితి సభ్యులు జి రాధాకృష్ణ, వియ్యపు రాజు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి హాకీ పోటీలు ప్రారంభం

హోరాహోరీ తలపడుతున్న క్రీడాకారులు

ప్రజాశక్తి -నక్కపల్లి : నక్కపల్లిలో స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ అండర్ - 17 బాల బాలికల 67 వ రాష్ట్రస్థాయి హాకీ టోర్నమెంట్ శుక్రవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను స్థానిక హాకీ క్రీడా ప్రాంగణం, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలోనూ ప్రారంభిం చారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా విద్యాశాఖాధికారిణి ఎమ్.వెంకటలక్ష్మమ్మ, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, క్రీడా విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ రవిబాబు, ఎంపీపీ రత్నం, జడ్పిటిసి సభ్యురాలు కాసులమ్మ, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్, సర్పంచ్ జయ రత్నకుమారి, వైస్ ఎంపీపీ నానాజీ ,టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ తదితరులు హాజరై క్రీడా పోటీలను ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ,క్రీడా జ్యోతిని వెలిగించి , జాతీయ జెండా,క్రీడా పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని డీఈవో వెంకటలక్ష్మమ్మ అన్నారు. బలిరెడ్డి సత్యవతి హాకీ క్లబ్ ఏర్పాటు చేసి అనేకమంది విద్యార్థులను హాకీ క్రీడాకారులుగా తీర్చి దిద్దుతున్న హాకీ క్లబ్ ఫౌండర్ బలిరెడ్డి సూరిబాబు ను ఘనంగా సత్కరించారు. సహకారాలు అందిస్తున్న క్లబ్ ప్రధాన కార్యదర్శి కొల్నాటి తాతాజీ కు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

హెూరాహెూరీగా పోటీలు

హాకీ క్రీడా ప్రాంగణంలో బాలుర విభాగంలో మొదటి రోజు కడప-శ్రీకాకుళం, విశాఖపట్నం-కర్నూలు హాకీ జట్లు, స్థానిక జిల్లా పరిషత్ హైస్కూలు క్రీడా మైదానంలో బాలికల విభాగంలో గుంటూరు-విజయనగరం, వెస్ట్ గోదావరి-చిత్తూరు, కర్నూలు-తూర్పు గోదావరి జిల్లాల జట్లు హెూరాహెూరీగా తలపడ్డాయి. 4,5 తేదీల్లో కూడా ఈ పోటీలు జరగనున్నాయి. పోటీలు ప్రారంభం ముందు విద్యార్థులు చేసిన ప్రదర్శనలు, నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి . ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మేడేటి శంకర్, కోసూరి శ్రీను, మీగడ సత్తిబాబు, ఎంఈఓ నరేష్, హెచ్ఎమ్. కోడి .శ్రీనివాసరావు, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ ఎమ్.నాగేశ్వరరావు, ఎ.శేఖర్,కె.ఎమ్ నాయుడు, తెలుగు ఉపాధ్యాయులు ఆచార్యులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

రోడ్డుపై ఉన్న గంజాయి ప్యాకెట్లు

రోడ్డుపై గంజాయి ప్యాకెట్లు

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్:మున్సిపాలిటీ లోని బలిఘట్టం మెయిన్ రోడ్‌పై గంజాయి ప్యాకెట్లు కలకలం రేపాయి. గంజాయి స్మగ్లర్ బైక్ పై సంచిలో ప్యాకింగ్ చేసిన గంజాయిని తీసుకొని తుని వెళ్తుండగా అదే సమయంలో ఎదురుగా వస్తున్న వ్యాన్ వస్తుంది. బైక్ వ్యానును తాకడంతో గంజాయి సంచి రోడ్డుపై పడిపోయి అందులో ఉన్న ప్యాకెట్లు రోడ్ పై చెల్లాచెదరయ్యాయని స్థానికులు తెలిపారు. దీంతో భయంతో వెంటనే గంజాయి స్మగ్లర్ పరారయ్యాడని తెలిపారు. అదే సమయంలో నర్సీపట్నం నుంచి నాతవరం వెళ్తున్న ఎస్సై రామారావు జనం గుమికూడి ఉండటాన్ని చూసి పోలీస్ వాహనం ఆపారు. వెంటనే సమాచారాన్ని నర్సీపట్నం టౌన్ పోలీసులకు తెలియజేశారు. టౌన్ ఎస్ఐ సుధాకర్‌రావు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.

చెక్కును ఇస్తున్న ఎమ్మెల్యే, ఆర్‌డిఒ

లోకో పైలట్ కుటుంబానికి

రూ.10 లక్షల చెక్కు అందజేత

ప్రజాశక్తి -కోటవురట్ల: ఈనెల 30న జరిగిన రైలు ప్రమాదంలో మరణించిన తంగేడు గ్రామస్తుడు, లోకో పైలట్ సింగంపల్లి మధుసూదన్‌రావు కుటుంబ సభ్యులకు శనివారం స్థానిక ఎమ్మెల్యే గొల్ల బాబురావు, ఆర్డిఓ వెంకట జయరాం పరామర్శించారు. మధుసూదన్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన 10లక్షల చెక్కును భార్య సూర్యలతకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సోమశేఖర్, వైస్ ఎంపీపీ దత్తుడు రాజు, పైల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అభిమానులతో సెల్ఫీ దిగుతున్న శ్రీలీల

సినీనటి శ్రీలీల సందడి

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : దేశంలోనే ప్రఖ్యాతిగాంచిన ఆభరణాల షోరూమ్ గోయాజ్ తన 6వ షోరూమ్‌ను విశాఖలో శుక్రవారం అట్టహాసంగా ప్రారంభించారు. ప్రఖ్యాత సినీ నటి శ్రీలీల రిబ్బన్ కత్తిరించి షో రూమ్ ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలనతో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మకాలు ప్రారంభించారు. అనంతరం షోరూమ్‌లో శ్రీలీల వెండి ఆభరణాలను పరిశీలిస్తూ సందడి చేశారు. ఈ సందర్భంగా శ్రీలీల మాట్లాడుతూ, వైజాగ్ తనకు బాగా నచ్చిన ప్రదేశమని, ఇక్కడికి షాప్ ఓపెనింగ్‌కు రావడం సంతోషంగా ఉందని అన్నారు. లాస్ట్ టైం విజయవాడలో ఇదే షాప్ ఓపెనింగ్‌కు వెళ్లానని గోయాజ్ సిల్వర్ షోరూమ్‌లో చాలా కలెక్షన్స్ ఉన్నాయని, అందరికీ నచ్చుతాయని చెప్పారు. శ్రీలీలను చూసేందుకు అభిమానులు పెద్ద సంఖ్యలో రావడంతో తాను నటించిన చిత్రాల పాటలకు నృత్యాలు చేస్తూ సందడి చేసింది. గోయాజ్ ఎమ్‌డి ప్రియాంక మాట్లాడుతూ, వైజాగ్ షోరూమ్ ప్రారంభోత్సవ ఆఫర్ కింద వెండి కొంటే 1 గ్రామ్ గోల్డ్ ఫ్రీగా ఇస్తున్నామని తెలిపారు. పెళ్లి వేడుకల కోసం సరికొత్త ఆభరణాలను డిజైన్ చేసినట్టు తెలిపారు.

పూర్ణా మార్కెట్‌లో కాంట్రాక్టర్ లూటీ

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : పూర్ణామార్కెట్ ప్రాంతములో ఆశీలు వసూలు పేరుతో చిల్లర వర్తకులను లూటీ చేస్తున్న కాంట్రాక్టర్, సిబ్బందిపై జివిఎంసి అధికారులు చర్యలు తీసుకోవాలని చిల్లర వర్తకుల సంఘం (సిఐటియు) కార్యదర్శి ఎం.సుబ్బారావు డిమాండ్ చేశారు. పూర్ణా మార్కెట్ ప్రాంతములో ఆశీలు కాంట్రాక్టర్ సిబ్బంది దౌర్జన్యాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయని పేర్కొన్నారు. అప్పులు చేసి తెచ్చుకున్న సరుకులు ఏ పూటకాపూట అమ్ముకుని జీవిస్తున్న పేద వర్తకుల వద్ద కాంట్రాక్టర్ సిబ్బంది నచ్చిన విధంగా ఆశీలు వసూలు చేస్తున్నారని తెలిపారు. పండగ రోజుల్లో రూ.వందల్లో ఆశీలను కట్టాలని దౌర్జన్యం చేస్తున్నారని, కట్టలేనివారి జంగిళ్లను గాలిలో ఎగిరిపోయేలా కాలితో తన్నుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. జివిఎంసి అధికారులు పట్టించుకోకపోవడంతో కాంట్రాక్టర్ రెచ్చిపోతున్నారని పేర్కొన్నారు. కాంట్రాక్టర్ పరిధికి సరిహద్దులు ఉన్నాయా? లేదా?, ఆశీలు ఎంత వసూలు చేయాలన్నది స్పష్టంగా వర్తకులకు తెలియచేయాలని డిమాండ్‌చేశారు. కాంట్రాక్టర్, సిబ్బంది దౌర్జన్యాలపైనా, అక్రమ ఆశీలు వసూళ్లపైనా ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికార్లు పట్టించుకోకపోవడం వెనుక ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. కాంట్రాక్టర్ దోపిడీని అరికట్టించే చర్య తీసుకోకుంటే జోనల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

జర్నలిస్టుల సంబరాలు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : ఎపిలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలన్న ఎపి క్యాబినెట్ నిర్ణయం పట్ల విశాఖలో జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద శుక్రవారం సాయంత్రం జర్నలిస్టులు సంబరాలు జరిపారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టు సంఘ నాయకులు రామచంద్రరావు మాట్లాడుతూ, వివిధ సంక్షేమ పథకాలు మాదిరిగానే జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయంలో కూడా అర్హులను గుర్తించడం అభినందనీయం అన్నారు. విశాఖ అక్రిడిడేటెడ్ హౌసింగ్ సొసైటీ గౌరవాధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల హామీ నెరవేర్చిన సిఎం జర్నలిస్టుల విషయంలో అత్యంత సానుకూలంగా వ్యవహరించారని అన్నారు. హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు బి.రవికాంత్ మాట్లాడుతూ, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు రావులవలస రామచంద్రరావు, విశాఖ అక్రిడిటేషన్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ గౌరవాధ్యక్షులు రాఘవేంద్ర రెడ్డి, సొసైటీ అధ్యక్షులు బి.రవికాంత్, విశాలాంధ్ర బ్యూరో రామకృష్ణ, హెచ్ఎంటివి బ్యూరో చీఫ్ అనురాధ, ఎపిడబ్ల్యూజెఎఫ్ జాయింట్ సెక్రెటరీ గోగుల శ్రీనివాసరావు, చంద్ర మోహన్, జి.జనార్ధన్‌రావు, ధవలేశ్వరం రవికుమార్ పాల్గొన్నారు.

ఎపిడబ్ల్యుజెఎఫ్ హర్షం

అక్రిడేటెడ్ జర్నలిస్టులకు మూడు సెంట్ల స్థలం ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ క్యాబినెట్ తీసుకున్న నిర్ణయంపై ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ విశాఖపట్నం జిల్లా యూనిట్లు హర్షం ప్రకటించాయి. ఈ మేరకు జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, జిల్లా అధ్యక్షులు పోతుమహంతి నారాయణ్ మాట్లాడుతూ, జర్నలిస్టులకు ముఖ్యమంత్రి ఎంతో మేలు చేశారన్నారు. ఐదేళ్లపాటు అక్రిడేషన్ కలిగి ఉన్న జర్నలిస్టులకు మూడు సెంట్ల స్థలం ఇవ్వాలన్న నిర్ణయంపై హర్షం ప్రకటించారు.

రైతుల సమక్షంలోనే రీ సర్వే

ప్రజాశక్తి-కోటవురట్ల:రైతులకు ముందస్తుగా సమాచారం అందజేసి వారి సమక్షంలోనే రీ సర్వే నిర్వహించాలని ఆర్డిఓ జయరాం సూచించారు. శుక్రవారం ఆయన పాములవాక గ్రామంలో నిర్వహిస్తున్న రీ సర్వే పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సర్వేను పారదర్శకంగా నిర్వహించి ఎటువంటి వివాదాలు లేకుండా చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జానకమ్మ, విఆర్ఓ రమేష్, విలేజ్ సర్వేయర్లు పాల్గొన్నారు.

బ్యాన్ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ లఘు చిత్ర ప్రదర్శన

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యాన వైజాగ్ షార్ట్ ఫిలిం మేకర్ అసోసియేషన్ నిర్మించిన బ్యాన్ ప్లాస్టిక్ లఘు చిత్ర ప్రదర్శన శుక్రవారం అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటుచేశారు. చిత్ర ప్రదర్శనను అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం నిర్వాహకులు విఎస్.పద్మనాభరాజు, వైజాగ్ ఫిలిం సొసైటీ కార్యదర్శి నరవ ప్రకాశరావు ప్రారంభించారు. అనంతరం నరవ ప్రకాశరావు మాట్లాడుతూ, నగరంలో ప్లాస్టిక్ బ్యాన్ ఉన్నప్పటికీ కొన్నిచోట్ల ప్రజలకు అవగాహన లోపంతో చిన్న చిన్న అవసరాలకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను ఉపయోగిస్తున్నారని, అది ఎంతటి అనర్థానికి దారితీస్తుందో ఈ లఘు చిత్రం తెలుపుతుందన్నారు. అసోసియేషన్ కార్యదర్శి ఎం.ఎల్లాజీ మాట్లాడుతూ, ప్లాస్టిక్‌ను నిషేధించాలంటే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ముఖ్యమైన అంశం అన్నారు. అసోసియేషన్ అధ్యక్షులు అబ్దుల్ అహ్మద్ ఆసర్ఫ్ మాట్లాడుతూ, అసోసియేషన్ ద్వారా ప్రతినెలా సమాజ హితం కోరే షార్ట్ ఫిలిమ్స్ నిర్మిస్తామని, దీనికి అందరి సహకారం అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వై.అప్పారావు, ఉమామహేష్, దిలీప్ కుమార్, కె.సంతోష్, నగర కళాకారులు పాల్గొన్నారు.

జనసేన సంయుక్త కన్వీనర్ల నియామకం

ప్రజాశక్తి -కొత్తకోట:రావికమతం మండలం లో జనసేన పార్టీ గ్రామ సంయుక్త కన్వీనర్లు గా పలువురు జన సైనికులను నియమించి నట్టు ఆ పార్టీ చోడవరం ఇన్ ఛార్జ్ పివి ఎస్ ఎన్ రాజు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు... రావికమతం, తట్ట బంద, తోట కూర పాలెం, గొంప, గుడి వాడ మరుపాక గ్రామాలకు పార్టీ కన్వీనర్లను నియమించామన్నారు.

ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాలు

సీతమ్మధార : జివిఎంసి. 45,46 వార్డుల పరిధిలో వాసుదేవనగర్ కమ్యూనిటీ హల్‌లో, 47వ వార్డు కప్పరాడ యుపిహెచ్‌సిలో నిర్వహించిన ఆరోగ్య సురక్ష వైద్యశిబిరంలో వైసిపి ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు పాల్గొన్నారు. శిబిరాల్లో ఉచితంగా అందిస్తున్న స్పెషలిస్ట్ వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కంపా హనోక్, స్టాండింగ్ కమిటీ సభ్యులు కంటిపాము కామేశ్వరి, వార్డు వైసిపి అధ్యక్షులు పైడి రమణ, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ఆళ్ల శివగణేష్ పాల్గొన్నారు.

నిధుల మంజూరుపై హర్షం

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలో తిరుమల తిరుపతి దేవస్థానం నిధులతో నర్సీపట్నం నియోజకవర్గానికి 85 దేవాలయాల మంజూరు కాగా అందులో గొలుగొండ మండలం రావణాపల్లి శివాలయంకు నిధులు మంజూరు కావడం పట్ల ఏఎంసి చైర్మన్ కొల్లు సత్యనారాయణ, కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు పెద్దిరాజు హర్షం వ్యక్తం చేశారు. ఈ దేవాలయం మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

ప్రతి అక్షరం - ప్రజల పక్షం
ప్రజాశక్తి దినపత్రిక
విలేకర్లు కావలెను
ప్రజాశక్తి దినపత్రికలో పనిచేసేందుకు క్రింది తెలిపిన కేంద్రాల్లో విలేకర్లు కావలెను.
అర్హత : ఇంటర్ ఉత్తీర్ణత, జర్నలిజంపై ఆసక్తి, సమస్యల పట్ల అవగాహన
-: విలేకరులు కావలసిన ప్రాంతాలు :-
అగనంపూడి, కూర్మన్నపాలెం, పూర్ణామార్కెట్, వన్‌టౌన్, అల్లిపురం, సాగర్‌నగర్, డాబాగార్డెన్స్, మద్దిలపాలెం, సిరిపురం, ఎ.యు., క్రైం రిపోర్టర్, జిల్లా పరిషత్, రాంపురం, ఎన్ఎడి జంక్షన్, కంచరపాలెం, పెదగంట్యాడ, అనకాపల్లి రూరల్
ఇంటర్వ్యూ : తేది 14-11-2023 మంగళవారం ఉదయం 10 గంటలకు
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు : 94900 99125, 94915 70765
ప్రజాశక్తి ఎడిషన్ కార్యాలయం : ప్లాట్ నెం.3 'జి' బ్లాక్, ఇండస్ట్రీయల్ పార్క్, వడ్లపూడి, ఆటోనగర్, విశాఖపట్నం-46